ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888
Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts
సంపుటి - 02 సంచిక -49 పేజీలు - 08 వెల - 06/-
శనివారం 31 మే 2025

# ఏపీలో పెట్టుబడులకు రెడ్ కార్పెట్..!

## : సీఐఐ సదస్సులో చంద్రబాబు

- సంపద సృష్టిలో పారిశ్రామికవేత్తలే కీలకం
- ఐలో పెట్టుబడులకు వారు ముందుకు రావాలి
- పివి దార్శనికతతోనే ఆర్థిక సంస్కరణల ఫలాలు
- ఇంటర్‌నెట్‌తో మొదలు అనేక విప్లవాలు రాక
- అమరావతిలో తొలి క్వాంటమ్ వ్యాలీ ఏర్పాటు
- సిఐఐ సదస్సులో సిఎం చంద్రబాబు కీలక ఉపన్యాసం







**న్యూఢిల్లీ,అమరావతి,మే30 (రిపబ్లిక్ న్యూస్):** సంపద సృష్టి జరగకపోతే సంక్షేమ కార్యక్రమాలు చేపట్టలేమని.. సంపద సృష్టి పారిశ్రామికవేత్తల ద్వారానే సాధ్యమవుతుందని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. సంపద సృష్టిలో ఏపీకి పారిశ్రామిక వేత్తలు సహకరించాలని కోరారు. పీవీ నరసింహారావు ప్రవేశపెట్టిన ఆర్థిక సంస్కరణలు దేశగతిని మార్చేశాయన్నారు. 1990లో ఇంటర్‌నెట్ విప్లవం వచ్చిందని, దాన్ని ముందుగా అందుకున్న వాళ్లలో తానూ ఒకడినని పేర్కొన్నారు. ప్రస్తుతం భారత్‌కు జనాభా అనుకూలత ఉందన్న చంద్రబాబు.. డెమోగ్రాఫిక్ డివిడెండ్‌ను భారత్ సరిగ్గా ఉపయోగించుకోవాలన్నారు. దిల్లీలో జరిగిన సీఐఐ వార్షిక సమ్మేళనంలో

ఆయన పాల్గొని ప్రభుత్వ విధానాలు, ఏపీలో అభివృద్ధి, పెట్టుబడుల అవకాశాలను వివరించారు. గతంలో ఉమ్మడి ఏపీ సీఎంగా ఉన్నప్పుడు వరుసగా 7-8 ఏళ్లు సీఐఐ సదస్సులు నిర్వహించాం. మొదటి నుంచి పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తూ వచ్చానని చంద్రబాబు వివరించారు. మిగతాది 2లో...

# బ్రహ్మోస్‌తో పాక్‌కు నిద్రలేని రాత్రులు



- వందల మైళ్ల చొరబడి ఉగ్రస్థావరాలపై దాడి
- స్వదేశీ తయారీ ఆయుధాలతోనే బుద్ధి చెప్పాం
- మన సాయుధ సంపత్తి సత్తాను గుర్తించిన ప్రపంచం
- ఆపరేషన్ సిందూర్ ముగియలేదు
- కాన్పూర్ సభలో ప్రధాని మోడీ ప్రసంగం

**కాన్పూర్,,మే30 (రిపబ్లిక్ న్యూస్):** ఆపరేషన్ సిందూర్ సమయంలో స్వదేశీ ఆయుధ శక్తికి యావత్ ప్రపంచం కళ్లారా చూసిందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. పాక్ భూభాగంలోని ఉగ్ర స్థావరాలను మన క్షిపణి వ్యవస్థలు ధ్వంసం చేశాయన్నారు. బ్రహ్మోస్ క్షిపణులు.. శత్రువులకు నిద్రలేని రాత్రులు మిగిల్చాయని అన్నారు. ఆపరేషన్ సిందూర్ ఇంకా ముగియలేదని స్పష్టం చేశారు. ఆపరేషన్ సిందూర్ సందర్భంగా బ్రహ్మోస్ క్షిపణులు మన దేశ శత్రువులకు నిద్ర లేకుండా చేశాయని ప్రధాని మోడీ అన్నారు. మిగతాది 2లో...

# గిరిజన గ్రామానికి రాచబాట

ఇచ్చిన హామీ మేరకు రహదారి నిర్మాణం
వెల్లడించిన డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్



**అమరావతి,మే30 (రిపబ్లిక్ న్యూస్):** ఆంధ్రప్రదేశ్‌లో గిరిజన ప్రాంతాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుపడి ఉందని ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ- సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. ఈ మేరకు అల్లూరి జిల్లా లక్కవరం నుంచి చీడిగొంద వరకూ రహదారిని నిర్మించినట్లు పవన్ తెలిపారు. సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్ వేదికగా మిగతాది 2లో...



# ‘వెన్నుపోటు దినం’

## కార్యక్రమం... పోస్టర్ ను ఆవిష్కరించిన వైసీపీ

- ఏడాది పాలనలో చంద్రబాబు ప్రభుత్వం ప్రజలను వెన్నుపోటు పొడిచిందన్న సజ్జల
- జూన్ 4న ‘వెన్నుపోటు దినం’ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని వెల్లడి
- అన్ని నియోజకవర్గాల్లో ర్యాలీలు నిర్వహిస్తామన్న సజ్జల

**అమరావతి,మే30 (రిపబ్లిక్ న్యూస్):** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తవుతున్నా, ఎన్నికల ముందు ఇచ్చిన హామీల్లో ఒక్కటి కూడా సంపూర్ణంగా అమలు చేయకుండా ప్రజలను వెన్నుపోటు పొడిచిందని వైసీపీ రాష్ట్ర సమన్వయకర్త సజ్జల రామకృష్ణారెడ్డి తీవ్రస్థాయిలో విమర్శించారు. చంద్రబాబు ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ జూన్ 4వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా మిగతాది 2లో...

# నాలుగేళ్ల కనిష్ఠానికి జీడీపీ వృద్ధి రేటు...

- కానీ చైనాతో పోలిస్తే మెరుగు!!
- 2024-25 ఆర్థిక సంవత్సరానికి దేశ జీడీపీ వృద్ధి 6.5 శాతంగా నమోదు
- అంతకుముందు 2023-24 ఆర్థిక సంవత్సరంలో 9.2 శాతం వృద్ధి రేటు
- 2024-25 చివరి త్రైమాసికంలో (జనవరి-మార్చి) వృద్ధి రేటు 7.4 శాతం
- చైనా తొలి త్రైమాసికంలో 5.4 శాతం వృద్ధి




2లో

# కాళేశ్వరం ప్రపంచ అద్భుతాల్లో ఒకటి



- బిఆర్ఎస్ హయాంలో రూ. 3.5 లక్షల కోట్ల పెట్టుబడులు
- లక్షల మంది యువతకు ఉద్యోగ అవకాశాలు
- తొమ్మిదేళ్ల తెలంగాణ విజయంపై కెటిఆర్

2లో

# ప్రపంచ సుందరి ఎవరో ?

- నేడే మిస్ వరల్డ్ 2025 గ్రాండ్ ఫైనల్
- హైదరాబాద్ హైటెక్స్‌లో భారీ ఏర్పాట్లు
- 150 దేశాల్లో పోటీల లైవ్ టెలికాస్ట్
- మిస్ వరల్డ్ విజేతకు రూ.8.5 కోట్ల ప్రైజ్‌మనీ
- హాజరు కానున్న సిఎం రేవంత్,
- గ్రాండ్ ఫినాలేకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు



2లో

**హైదరాబాద్:,మే30 (రిపబ్లిక్ న్యూస్):** హైదరాబాద్ వేదికగా జరుగుతున్న 72వ మిస్ వరల్డ్ 2025 పోటీలు కీలక దశకు చేరుకున్నాయి. ఈ నెల 31 శనివారం సాయంత్రం ఆరున్నర గంటల నుంచి మిస్ వరల్డ్ గ్రాండ్ ఫైనల్ వేడుక హైటెక్స్‌లో నిర్వహించేందుకు అటు మిస్ వరల్డ్ నిర్వాహకులు, మిగతాది 2లో...

# పోలవరం బ్యాక్ వాటర్‌పై జాయింట్ సర్వే



**హైదరాబాద్: మే30 (రిపబ్లిక్ న్యూస్):** ఏపిలోని పోలవరం ప్రాజెక్టు బ్యాక్‌వాటర్ వల్ల తెలంగాణలోని ఆరు వాగుల పరిధిలో ఎదురయ్యే సమస్యలపై సమగ్ర అధ్యయనం చేయాలని కేంద్ర జలసంఘం (సిడబ్ల్యూసి) సానుకూలంగా స్పం దించింది. పోలవరంపై తెలంగాణ ప్రభుత్వం లేవనెత్తుతున్న అభ్యంతరాలమిగతాది 2లో...

# గిరిజన గ్రామానికి రాచబాట

**(మొదటి పేజీ తరువాయి)**

రోడ్డు నిర్మాణానికి సంబంధించిన వివరాలను ఆయన వెల్లడించారు. ఎన్నికల హామీ మేరకు లక్కవరం నుంచి చీడిగొంద వరకూ రూ.87.19 లక్షల వ్యయంతో 1.01కి.మీ. రహదారిని నిర్మించినట్లు పవన్ పేర్కొన్నారు. గిరిజన గ్రామాలు, ఃఏ ప్రాంతాలకు రహదారులు నిర్మించాలనే ఉద్దేశ్యంతో కేంద్రం చేపట్టిన ఃఓఆకఃఆక పథకంలో భాగంగా ఈ రహదారిని నిర్మించినట్లు- తెలిపారు. ఈ రోడ్డు నిర్మాణం ద్వారా దాదాపు 183 మంది గిరిజనులకు రహదారి సమస్య పరిష్కారం అయ్యిందని పవన్ వెల్లడించారు.మరోవైపు ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం గ్రామీణాభివృద్ధి శాఖ ద్వారా గిరిజన ప్రాంతాలకు మౌలిక సదుపాయాలు కల్పిస్తోందని పవన్ చెప్పారు. అందులో భాగంగా రూ.1000 కోట్ల నిధులతో అడవి తల్లి బాట కార్యక్రమం చేపట్టి మౌలిక సదుపాయాలు కల్పిస్తూ గిరిజనులను అభివృద్ధికి చేరువ చేస్తున్నట్లు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చెప్పుకొచ్చారు.

# కాళేశ్వరం ప్రపంచ అద్భుతాల్లో ఒకటి

### బిఆర్ఎస్ హయాంలో రూ. 3.5 లక్షల కోట్ల పెట్టుబడులు

### లక్షల మంది యువతకు ఉద్యోగ అవకాశాలు

### తొమ్మిదేళ్ల తెలంగాణ విజయంపై కెటిఆర్ ప్రసంగం

హైదరాబాద్,,**మే30 (రిపబ్లిక్ న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో.. పదేండ్లలో 8 వేలకు పైగా అనుమతులు, రూ. 3.5 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. దీంతో లక్షల మంది యువతకు ఉద్యోగ అవకాశాలు వచ్చాయని కేటీఆర్ పేర్కొన్నారు.

లండన్‌లో జరుగుతున్న బ్రిడ్జ్ ఇండియా వీక్ 2025 సదస్సులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొని ప్రధాన ఉపన్యాసం ఇచ్చారు. సదస్సులో.. 'స్థిరమైన వృద్ధితో ప్రపంచ ఆర్థిక రంగాన్ని నడిపించడం లో తెలంగాణ ఎందుకు ముఖ్య' అనే అంశంపై కేటీఆర్ ప్రధాన ఉపన్యాసం ఇచ్చారు.ఈ సదస్సులో వివిధ దేశాల రాజకీయ నాయకులు, ప్రభావశీల వ్యక్తులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో 9 ఏండ్ల బీఆర్ఎస్ పాలనలో అభివృద్ధి కేంద్రంగా సాగిన పాలన, ఆలోచనలు అద్భుత ఆవిష్కరణలుగా మారిన విధానంతో పాటు- తెలంగాణ విజయ ప్రస్థానాన్ని కేటీఆర్ తన ప్రధానోపనాస్యంలో వివరించారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో దేశంలోనే తెలంగాణ నంబర్ వన్‌గా నిలిచిందని కేటీఆర్ తెలిపారు. హైదరాబాద్‌లో టాప్ 5 మల్టీనేషనల్ కంపెనీల అతిపెద్ద క్యాంపస్‌లు నెలకొల్పాయి. టీఎస్ ఐపాస్‌తో సెల్ఫ్ సర్టిఫికేషన్ విధానం

ప్రవేశపెట్టాం. కేసీఆర్ తీసుకొచ్చిన టీ-ఎస్ ఐపాస్‌తో పెట్టు-బడులను భారీగా ఆకర్షించింది. దేశంలోని ఏ రాష్ట్రంలోనూ ఇలాంటి విప్లవాత్మక విధానం లేదు. పదేండ్లలో 8 వేలకు పైగా అనుమతులు, రూ. 3.5 లక్షల కోట్ల పెట్టు-బడులు వచ్చాయి. తెలంగాణకు ఐటీ- కంపెనీలు తీసుకువచ్చి 10 లక్షల మంది స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాము. మినిమమ్ గవర్నమెంట్.. మ్యాగ్జిమమ్ గవర్నెన్స్ మా విధానం. తెలంగాణలో పెట్టు-బడులు పెట్టండి. తెలంగాణలో ప్రతి ఇంటికి సురక్షిత మంచినీరు అందించామని కేటీఆర్ గుర్తు చేశారు.దృఢ నాయకత్వం, ప్రజల జీవితాలను మార్చాలన్న చిత్తశుద్ధి ఉంటే అద్భుతమైన ప్రగతి సాధ్యమని తెలంగాణ రాష్ట్రం నిరూపించిందని అన్నారు. తొమ్మిదేళ్ల భారాస పాలనలో తెలంగాణ సాధించిన విజయాలు దేశానికే కాదు ప్రపంచానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. సంపద సృష్టించడంతో పాటు- సమాజంలోని అట్టడుగు వర్గాలకు సమానంగా పంచడమే తమ హయాంలో తెలంగాణను దేశంలోనే ప్రత్యేకంగా నిలిపిందని వివరించారు. భారాస హయాంలో అభివృద్ధి, సంక్షేమ రంగాల్లో విప్లవాత్మక పంథాను అనుసరించి వివిధ రంగాల్లో తీసుకొచ్చిన మార్పులు, విధానాలపై తన అనుభవాలు, ఆలోచనలను పంచుకున్నారు. కేసీఆర్ నాయకత్వంలోని భారాస ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి మధ్య అద్భుత సమతుల్యత సాధించిందన్నారు. తమ హయాంలో పాలనను ప్రజలకు చేరువ చేయడంతో పాటు- ప్రభుత్వ జోక్యాన్ని తగ్గించి వ్యక్తుల కంటే విధానాలకే ప్రాధాన్యత ఇచ్చామన్నారు. విప్లవాత్మక మార్పులను ఆహ్వానించడంతో పాటు- నిర్ణయాధికారాన్ని వికేంద్రీకరించడమే తెలంగాణను మిగతా రాష్ట్రాల కంటే ప్రత్యేకంగా మార్చిందని తెలిపారు. ఇంజనీరింగ్ అద్భుతంగా చెప్పుకొనే చైనాలోని త్రీ గోర్జెస్ డ్యామ్‌కు సరిసమానమైన ప్రాజెక్టు తెలంగాణలోని కాళేశ్వరం అని వివరించారు. ప్రతి సీజన్‌కు 45 లక్షల ఎకరాలకు సాగునీటిని అందిస్తున్నామని... అన్ని రకాల అనుమతులను తీసుకొని, నిర్వాసితులకు సరైన పరిహారం ఇచ్చి కేవలం మూడేళ్లలోనే ప్రాజెక్టును పూర్తి చేసి దేశం మొత్తం నివ్వెరపోయేలా చేశామని పేర్కొన్నారు. కేసీఆర్ నేతృత్వంలో దేశంలోనే తొలిసారి కోటి ఇళ్లకు మిషన్ భగీరథతో సురక్షిత మంచినీటిని అందించినట్లు- వివరించారు.

# నాలుగేళ్ల కనిష్ఠానికి జీడీపీ వృద్ధి రేటు...

అమరావతి,**మే30 (రిపబ్లిక్ న్యూస్):**

భారత ఆర్థిక వ్యవస్థ వృద్ధి వేగం కొంత మందగించింది. శుక్రవారం విడుదలైన అధికారిక గణాంకాల ప్రకారం, 2024-25 పూర్తి ఆర్థిక సంవత్సరానికి స్థూల జాతీయోత్పత్తి (జీడీపీ) వృద్ధి రేటు 6.5 శాతంగా నమోదైంది. అంతకుముందు ఆర్థిక సంవత్సరమైన 2023-24లో నమోదైన 9.2 శాతం వృద్ధితో పోలిస్తే ఇది గణనీయమైన తగ్గుదల అని జాతీయ గణాంక కార్యాలయం (ఎన్ఎస్ఓ) వెల్లడించింది.2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను జీడీపీ వృద్ధి 6.5 శాతంగా ఉండవచ్చని ఎన్ఎస్ఓ తన రెండో ముందస్తు అంచనాల్లో పేర్కొంది. ప్రస్తుతం విడుదలైన గణాంకాలు ఆ అంచనాలకు అనుగుణంగానే ఉన్నాయి. కొవిడ్ మహమ్మారి సంక్షోభం తదనంతరం ఆర్థిక వ్యవస్థ వేగంగా పుంజుకున్న తర్వాత, వృద్ధి రేటు ఈ స్థాయికి చేరడం ఇదే మొదటిసారి కావడం గమనార్హం.ఇక, 2024-25 ఆర్థిక సంవత్సరం చివరి త్రైమాసికం (జనవరి-మార్చి 2025) విషయానికొస్తే, జీడీపీ వృద్ధి రేటు 7.4 శాతంగా నమోదైంది. అయితే, 2023-24 ఆర్థిక సంవత్సరం నాలుగో త్రైమాసికంలో నమోదైన 8.4 శాతం వృద్ధితో పోలిస్తే ఇది తక్కువేనని ఎన్ఎస్ఓ గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. మరోవైపు, చైనా ఆర్థిక వ్యవస్థ 2025 మొదటి మూడు నెలల కాలంలో (జనవరి-మార్చి) 5.4 శాతం వృద్ధిని నమోదు చేసినట్లు గణాంకాలు పేర్కొంటున్నాయి.

# పోలవరం బ్యాక్ వాటర్‌పై జాయింట్ సర్వే

**(మొదటి పేజీ తరువాయి)**

మేరకు క్షేత్రస్థాయిలో జాయింట్ సర్వే నిర్వహించాలని నిర్ణయించింది. పోలవరం ప్రాజెక్టకు సంబంధించి న క్రాస్ సెక్షన్లు, ఇతర సాంకేతిక సమాచారా న్ని కూడా సేకరించాలని పోలవరం ప్రాజెక్టు అథారిటీ (పీపీఏ), సిడబ్ల్యూసి హైదరాబాద్ వి భాగాన్ని ఆదేశించింది. ఈ మేరకు కేంద్ర జల సంఘం (సిడబ్లూసి) చీఫ్ ఇంజనీర్ (హైడ్రలాజికల్ స్టడీస్ ఆర్గనైజేషన్) విశాల్ గార్గ్ ఆదేశా లు జారీచేశారు. ఈ అధ్యయనానికి అయ్యే ఖ ర్చును పోలవరం ప్రాజెక్టు అథారిటీ(పిపిఏ) భ రించనున్నది.పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్ట్ ని ర్మాణం వల్ల బ్యాక్‌వాటర్ కారణంగా తెలంగాణలోని ఆరు ప్రధాన వాగుల్లో డ్రైనేజీ వ్యవస్థకు తీవ్ర అంతరాయం కలుగడంతో పాటు అనేక గ్రామాలు ముంపునకు గురయ్యే ప్రమాదం ఉందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆందోళన వ్యక్తం చేస్తూ తమ అభ్యంతరాలను కేంద్ర జలసంఘం దృష్టికి తీసుకువెళ్ళింది. ఈ నేపథ్యం లో గత ఏప్రిల్ 8వ తేదీన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల అధికారులతో జరిగిన అంతర్రాష్ట్ర సమావేశంలో ఈ ఆరు వాగులపై డ్రైనేజీ సమస్యల అధ్యయనం చేయాలని నిర్ణయించారు. దీనికి అనుగుణంగా, పోలవరం ప్రాజెక్ట్ అథారిటీ కేంద్ర జల సంఘాన్ని అధ్యయనం చేయాలని కోరింది. దీని ఆధారంగా కేంద్ర జల సం ఘం ఈ నెల 23న పోలవరం ప్రాజెక్టు అథారిటీ మెంబర్ సెక్రటరీకి ఒక లేఖ రాసింది.

# ఏపీలో పెట్టుబడులకు రెడ్ కార్పెట్..!

**(మొదటి పేజీ తరువాయి)**

ప్రస్తుతం ఏఐ, క్వాంటం కంప్యూటింగ్, డ్రోన్లు కీలక పాత్ర పోషిస్తున్నాయి. సీసీ కెమెరాలు, సెన్సార్లు, ఐఓటీలు.. ఇలా చాలా టెక్నాలజీ వచ్చింది. ఇప్పుడు సమాజానికి కావాల్సింది పారిశ్రామికవేత్తలే. నేను నాలుగోసారి ముఖ్యమంత్రిగా ఉన్నా.. చాలా మంది నాయకులను చూశాను. సరైన సమయంలో సరైన నాయకుడిగా మోదీ ప్రధానిగా ఉన్నారు. మోదీ నాయకత్వం.. దేశానికి ఓ ప్రధాన బలం అన్నారు. అమరావతిలో దేశంలోనే మొట్టమొదటి క్వాంటం వ్యాలీని ఏర్పాటు చేస్తున్నాం. గతంలో ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అన్నాను.. ఇప్పుడు స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అంటున్నాను. విశాఖలో టీసీఎస్ మొదలవుతోంది.. ఆర్సెల్లార్ మిట్టల్ పరిశ్రమ ప్రారంభం కాబోతోంది. విశాఖకు గూగుల్ రాబోతోంది. ఏపీలో గ్రీన్ ఎనర్జీకి మంచి అవకాశాలు ఉన్నాయని వివరించారు. సోలార్, విండ్, పంప్డ్ ఎనర్జీ.. అన్నింటిలోనూ ఏపీ ముందు వరుసలో ఉంది. గ్రీన్ ఎనర్జీ కోసం ఎన్నో కంపెనీలు చాలా ఆసక్తిగా ఉన్నాయి. ఏడాదిలో రూ.5లక్షల కోట్ల పెట్టుబడుల ప్రతిపాదనలు అందుకున్నాం. ఈ ప్రాజెక్టుల ద్వారా నాలుగున్నర లక్షల ఉద్యోగాలు వస్తాయి. మైనింగ్, టూరిజంలోనూ ఏపీలో మంచి అవకాశాలు ఉన్నాయని బాబు అన్నారు. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ఏర్పాటవుతోంది. 175 నియోజకవర్గాల్లో 175 పారిశ్రామిక పార్కులు ఏర్పాటు చేస్తాం. ప్రతి ఇంటి నుంచి ఓ పారిశ్రామికవేత్త రావాలన్నదే నా లక్ష్యం అన్నారు. దావోస్‌లో ఏటా పారిశ్రామికవేత్తల సదస్సు జరుగు తుందని, అక్కడికి వెళ్లొద్దని కొందరు తనకు సూచించారని చంద్రబాబు తెలిపారు. అక్కడ ప్రముఖులతో సంబంధాల దృష్ట్యా పేదలు ఓట్లు వేయరని చెప్పారని గుర్తు చేశారు. ఆ సమయంలో ప్రధాని కూడా దావోస్ వెళ్లలేదని పేర్కొన్నారు. 1995 నుంచి తాను మాత్రమే దావోస్‌కు తరచూ వెళ్తున్నానని సీఎం చంద్రబాబు చెప్పుకొచ్చారు. సంపద సృష్టి జరగాలని, అది పారిశ్రామికవేత్తల ద్వారానే సాధ్యమని ఉద్ఘాటించారు. సంపద సృష్టి ద్వారానే పేదల ఆదాయం పెరుగుతుందని స్పష్టం చేశారు. ఏపీ అభివృద్ధి, పెట్టుబడుల అవకాశాలు, ప్రభుత్వ విధానాలపై ప్రసంగించారు. ఆదాయం పెరిగితే సంక్షేమ కార్యక్రమాలు చేపట్టవచ్చని వెల్లడించారు. సరైన సమయంలో దేశానికి ప్రధానిగా నరేంద్రమోదీ ఉన్నారని ప్రశంసించారు. భారత్‌కు మోదీ నాయకత్వం ప్రధాన బలమని కొనియాడారు. చైనా ఆర్థిక వ్యవస్థ భారత్‌కు నాలుగున్నర రెట్లు-, అలాగే అమెరికా ఆర్థిక వ్యవస్థ ఏడు రెట్లు ఎక్కువని వివరించారు. సరైన పాలసీలు రూపొందిస్తే మన ప్రగతిని ఎవరూ ఆపలేరని సీఎం చంద్రబాబు చెప్పుకొచ్చారు. దేశానికి రానున్న పదేళ్లు అత్యంత కీలకమని అన్నారు. హైదరాబాద్ బ్రౌన్ ఫీల్డ్ సిటీ-.. అమరావతి గ్రీన్ ఫీల్డ్ సిటీ- అని అభివర్ణించారు. ఐటీ- పరిశ్రమల వల్లే హైదరాబాద్‌కు లబ్ధి జరిగిందని స్పష్టం చేశారు. 2047 విజన్ లక్ష్యంగా భారత్ ముందుకు సాగుతోందని వివరించారు. సాంకేతిక విప్లవంలో చాలా మార్పులు వచ్చాయని, ఏపీలో 15 శాతం వృద్ధి రేటు- తన లక్ష్యమని వెల్లడించారు. డెమోగ్రాఫిక్ డివిడెండ్‌ను భారత్ సరిగా ఉపయోగించుకోవాలని.. ఏఐ, క్వాంటం కంప్యూటింగ్, డ్రోన్లదే నేడు కీలకపాత్ర అని వివరించారు. ఇప్పుడు సమాజానికి కావాల్సింది పారిశ్రామికవేత్తలేనని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# బ్రహ్మోస్‌తో పాక్‌కు నిద్రలేని రాత్రులు

**(మొదటి పేజీ తరువాయి)**



శుక్రవారం ప్రధాని మోడీ ఉత్తరప్రదేశ్‌లోని కాన్పూర్‌లో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో మోడీ ప్రసంగిస్తూ త్రివిధ దళాలను, ఆపరేషన్ సిందూర్‌ను ప్రశంసించారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో మన సోదరీమణుల కోపాన్ని ప్రపంచమంతా చూసిందని తెలిపారు. పాకిస్థాన్ లోపల.. వందల మైళ్ల లోపల.. వారి ఇళ్లల్లోకి చొరబడి ఉగ్రవాద స్థావరాలను నాశనం చేసినట్లు- తెలిపారు. ఆపరేషన్ సిందూర్‌తో పాకిస్థాన్ గజగజలాడిందని.. దెబ్బతో పాకిస్థాన్ కాళ్ల బేరానికి వచ్చి కాల్పుల విరమణకు విజ్ఞప్తి చేసిందని వెల్లడించారు. ఈ సందర్భంగా భారత సైన్యం పనితీరుపై ప్రధాని ప్రశంసలు కురిపించారు. ఆపరేషన్ సిందూర్ ఇంకా ముగియలేదు. స్వదేశీ ఆయుధ సామర్థ్యం, మేకిన్ ఇండియా శక్తిని ఇది ప్రపంచానికి చూపించింది. పాకిస్థాన్‌లో వందల కిలోమీటర్ల దూరంలో ఉన్న ఉగ్రస్థావరాలను నాశనం చేశాం. భారత ఆయుధాలు, క్షిపణి వ్యవస్థలు పాక్ భూభాగంలోకి చొచ్చుకెళ్లి శత్రువులను గడగడలాడించాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు. కాన్పూర్‌లో పలు అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసిన ఆయన.. అమేథీలోని ఏకే203 రైఫిల్ ఉత్పత్తి ప్రారంభమైందన్నారు. భారత సైన్యం దాడులకు దిగివచ్చిన పాకిస్థాన్.. యుద్ధాన్ని ముగించాలంటూ వేడుకుందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. అణ్వాయుధ బెదిరింపులకు భారత్ బయపడదని, దాని ఆధారంగా నిర్ణయాలు తీసుకోదన్నారు. పాకిస్థాన్ కుట్రలు, కుతంత్రాలు ఇక పనిచేయవని స్పష్టం చేశారు. ప్రతి ఉగ్రదాడికి తగిన సమాధానం చెప్పడమే భారత్ సిద్ధాంతమన్నారు. అందుకు సమయం, అనుసరించే విధానాన్ని సాయుధ బలగాలే నిర్ణయిస్తాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఉగ్రదాడులపై భారత్ ఎప్పుడూ తీవ్రంగా స్పందిస్తుందని.. సైన్యం సమయం, ప్రణాళికలు వేసుకుని దాడి చేస్తుందని చెప్పుకొచ్చారు. ఇక అణు బెదిరింపులకు భారత్ ఎప్పుడూ భయపడదని తెలిపారు. స్వచ్ఛమైన కాన్పూర్ శైలిలో చెప్పాలంటే.. శత్రువు ఎక్కడున్నా వాళ్ల అంతు చూస్తామని మోడీ హెచ్చరించారు. కేవలం స్వదేశీ పరిజ్ఞానంతో తయారైన ఆయుధాలనే ఆపరేషన్ సిందూర్‌లో ఉపయోగించినట్లు- చెప్పారు. ప్రపంచమంతా మేక్ ఇన్ ఇండియా శక్తిని.. మన దేశీ ఆయుధాలను చూసిందన్నారు. ఇక మన బ్రహ్మోస్ క్షిపణులు శత్రు భూభాగంలోకి ప్రవేశించి లక్ష్యాలను గుర్తించి విధ్వంసం సృష్టించిందని వెల్లడించారు. రక్షణ రంగంలోని పెద్ద కంపెనీలన్నీ ఉత్తరప్రదేశ్‌లోనే ఉన్నాయని.. అమేథీకి సమీపంలోనే ఏకే-203 రైఫిల్ ఉత్పత్తి ప్రారంభమైందని చెప్పారు. బ్రహ్మోస్ కొత్త చిరునామా ఉత్తరప్రదేశేనని మోడీ ప్రకటించారు. ఏప్రిల్ 22న పహల్గామ్‌లో జరిగిన ఉగ్ర దాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోయారు. దీంతో భారత ప్రభుత్వం.. పాకిస్థాన్‌పై కఠిన నిర్ణయాలు తీసుకుంది. సింధు జలాలు నిలిపేసింది. వీసాలను రద్దు చేసింది. అలాగే అటారీ సరిహద్దు నిలిపేసింది. ఇక మే 7న పాకిస్థాన్‌పై ఆపరేషన్ సిందూర్ చేపట్టింది. దాదాపు 100 మంది ఉగ్రవాదులు హతమయ్యారు. అంతేకాకుండా పాకిస్థాన్ వైమానిక స్థావరాలు దెబ్బతిన్నాయి. ఈ కార్యక్రమంలో సిఎం యోగి ఆదిత్యానాథ్ తదితరులు పాల్గొన్నారు.

# 'వెన్నుపోటు దినం'

**(మొదటి పేజీ తరువాయి)**

'వెన్నుపోటు దినం' కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆయన ప్రకటించారు. తాడేపల్లిలోని వైసీపీ కేంద్ర కార్యాలయంలో పార్టీ నేతలతో కలిసి 'వెన్నుపోటు దినం' పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సజ్జల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ, మోసపూరిత వాగ్దానాలతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు, ప్రజల సంక్షేమాన్ని ఏమాత్రం పట్టించుకోని దుర్మార్గమైన పాలన అందిస్తున్నారని ఆరోపించారు. దేశ చరిత్రలో ఇటువంటి పాలనను ఎప్పుడూ చూడలేదని ఆయన వ్యాఖ్యానించారు. ప్రభుత్వ ఈ వైఖరిని ప్రశ్నిస్తూ, వైసీపీ తలపెట్టిన 'వెన్నుపోటు దినం' నిరసన కార్యక్రమాల ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబు కళ్లు తెరిపిస్తామని సజ్జల పేర్కొన్నారు.చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం తన ఏడాది పాలనలో నిరంకుశ, అరాచక విధానాలను ప్రజలకు పరిచయం చేసిందని సజ్జల విమర్శించారు. కూటమి పార్టీలు మోసపూరిత వాగ్దానాలతో ప్రజలను భ్రమల్లోకి నెట్టి అధికారంలోకి వచ్చి జూన్ 4వ తేదీకి ఏడాది అవుతోందని, ఒక్క ఎన్నికల హామీని కూడా పూర్తిగా అమలు చేయకుండా ప్రజలను దారుణంగా మోసం చేయడం చరిత్రలో ఎన్నడూ జరగలేదని ఆయన అన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించకుండా ఉండేందుకు రాష్ట్రంలో భయోత్పాత వాతావరణాన్ని సృష్టిస్తున్నారని ఆరోపించారు.అధికారంలోకి వచ్చిన చంద్రబాబు, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడం చాలా కష్టమని చెబుతున్నారని సజ్జల ఎత్తి చూపారు. సంపద సృష్టిస్తానని, పేదల బతుకుల్లో వెలుగులు నింపుతానంటూ ప్రగల్భాలు పలికిన చంద్రబాబు, ఇప్పుడు 'పీ-4' అంటూ కొత్త నాటకాలకు తెరతీశారని, పేదరిక నిర్మూలన బాధ్యత నుంచి తప్పుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. 1995లో సొంత మామకు వెన్నుపోటు పొడిచి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు, ఆ తర్వాత 1999, 2014, 2024 ఎన్నికల్లోనూ ప్రజలను మోసం చేసి అధికారం చేపట్టారని విమర్శించారు. గతంలో హామీలను అమలు చేస్తానంటూ అబద్ధాలు చెప్పిన చంద్రబాబు, ఇప్పుడు బరితెగించి హామీలను అమలు చేయడం కుదరదంటూ నిర్లక్ష్యంగా మాట్లాడుతున్నారని సజ్జల మండిపడ్డారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తొలి ఏడాదిలోనే రాష్ట్రంపై రూ.1.49 లక్షల కోట్ల అప్పుల భారం మోపారని, ఆ సొమ్మును దేనికి వినియోగించారో తెలియడం లేదని సజ్జల అన్నారు. ఆనాడు మామకు వెన్నుపోటు పొడిచిన చంద్రబాబు, ఈరోజు నేరుగా తనను నమ్మి ఓటు వేసిన ప్రజలనే వెన్నుపోటు పొడిచారని అన్నారు. ఈ మోసాన్ని ప్రశ్నిస్తూ వైసీపీ 'వెన్నుపోటు దినం' నిర్వహిస్తోందని ఆయన తెలిపారు. నియోజకవర్గ స్థాయిలో పార్టీ శ్రేణులు ర్యాలీలుగా వెళ్లి స్థానిక అధికారులకు వినతిపత్రాలు సమర్పిస్తాయని చెప్పారు. ఎన్నికల హామీలను తక్షణమే అమలు చేయాలని, ఈ ఏడాది కాలంగా ప్రజలకు ఇస్తామన్న అన్ని పథకాల లబ్ధిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో పార్టీ శ్రేణులతో పాటు మోసపోయిన ప్రజలు కూడా పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వాన్ని నిలదీయాలని సజ్జల రామకృష్ణారెడ్డి పిలుపునిచ్చారు.ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో మాజీ మంత్రులు ధర్మాన కృష్ణదాస్, ఆదిమూలపు సురేష్, అంబటి రాంబాబు, సాకే శైలజానాథ్, ఎమ్మెల్సీలు లేళ్ల అప్పిరెడ్డి, కల్పలతారెడ్డి, కుంభా రవి, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ సుందరి ఎవరో ?

**(మొదటి పేజీ తరువాయి)**

, ఇటు రాష్ట్ర పర్యాటక శాఖ అధికారులు విస్తృత ఏర్పాట్లు చేశారు. ఈ చివరి ఘట్టాన్ని వీక్షించేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులు, సెలబ్రెటీలు, సినీ, రాజకీయ ప్రముఖులు కూడా హాజరవుతున్నారు. ఇందుకు అనుగుణంగా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు జరిగాయి. 72వ ప్రపంచ సుందరిగా ఎంపికైన విజేత తలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కిరీటం పెట్టనున్నారు. ప్రపంచ వ్యాప్తంగా 108 మంది వివిధ దేశాల పోటీదారులు అందం, ఉద్దేశం, ఐక్యతను జరుపుకునే ఈ కార్యక్రమంలో మిస్ వరల్డ్ కిరీటం కోసం పోటీపడతారు. సుమారు 20 రోజుల పాటు జరిగిన వివిధ కార్యక్రమాల్లో వీరంతా పాల్గొని తమ ప్రతిభను చాటటంతో పాటు, తెలంగాణలో ప్రముఖ పర్యాటక, ఆధ్యాత్మిక ప్రాంతాలను సందర్శించిన సంగతి తెలిసిందే.'తెలంగాణ జరూర్ ఆనా నినాదాన్ని' ఈ వేడుక ద్వారా ప్రపంచవ్యాప్తం చేశారు. గ్రాండ్ ఫినాలేలో విజేతగా ఎంపికైన వారికి రూ.8.5 కోట్ల ప్రైజ్ మనీని అందించనున్నారు.కాగా ఈ వేడుకకు మిస్ వరల్డ్ 2016 స్టెఫానీ డెల్ వాలె, భారతీయ ప్రెజెంటర్ సచిన్ కుంభర్ హోస్ట్‌లుగా వ్యవహరిస్తారు. బాలీవుడ్ తారలు జాక్వెలిన్ ఫెర్నాండెజ్, ఇషాన్ ఖట్టర్ ఫైనల్స్‌లో స్టేజ్ పైన లైవ్ ప్రదర్శనలు ఇవ్వనున్నారు. ప్రముఖ మానవతావాది, నటుడు సోనూ సూద్‌కు మిస్ వరల్డ్ హ్యూమానిటేరియన్ అవార్డును ప్రధానం చేయనున్నారు. ఆయన ఫైనల్స్ కు న్యాయ నిర్ణేతగా కూడా వ్యవహరిస్తారు. ఇతర జ్యూరీలుగా సుధా రెడ్డి, డాక్టర్ కారినా టర్రెల్ (మిస్ ఇంగ్లాండ్ 2014), మిస్ వరల్డ్ సీఈఓ జూలియా మోర్లీ ఉన్నారు. మిస్ వరల్డ్ 2017, బాలీవుడ్ నటి మనుషి చిల్లర్ ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా కనిపించనున్నారు. ఈ గ్రాండ్ ఫినాలే కార్యక్రమం భారతదేశంలో సోనీ లివ్లో లైవ్, మిస్ వరల్డ్ యూ ట్యూబ్ ఛానెల్ లో ప్రత్యక్ష ప్రసారం అవుతుంది. దాదాపు 150 దేశాల్లో జాతీయ టెలివిజన్లో ఈ కార్యక్రమం ప్రసారం చేసేందుకు ఏర్పాట్లు చేశారు.

ఫైనల్స్‌లో ఎంపిక విధానం

మిస్ వరల్డ్ 2025లో పాల్గొన్న 108 మంది పోటీదారుల నుండి, ప్రతి ఖండం అంటే అమెరికా, కరీబియన్, ఆఫ్రికా, యూరప్, ఆసియా, ఓషియానియా నుండి 10 మంది సెమీ ఫైనలిస్టులు, మొత్తం 40 మంది క్వార్టర్ ఫైనల్స్‌కు చేరతారు. %-% కొందరు పోటీదారులు ఫాస్ట్-ట్రాక్ ఛాలెంజ్‌ల ద్వారా ఇప్పటికే క్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకున్నారు.

# రైతుకు భరోసా లేదు

## : కొత్తూరు సత్యం



**కర్నూలు ప్రతినిధి మే30 (రిపబ్లిక్ న్యూస్):**
రుతుపవనాలు రైతుకు సహకరిస్తున్న అధికారులు సహకరించడం లేదని రైతుకు భరోసా లేకుండా పోయిందని జనతా ఫౌండేషన్ వ్యవస్థాపకులు రాయలసీమ రాష్ట్ర ఉద్యమ నాయకులు కొత్తూరు సత్యనారాయణ గుప్తా ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం అయినా మాట్లాడుతూ ఒకవైపు వర్షాలు పడుతున్నాయని రైతుకు ఆనందాన్ని కలిగిస్తున్న వేసే విత్తనం ఎంతవరకు నాణ్యమైనదో అర్థం గాక అయోమయం పరిస్థితిలో ఉన్నారని ఆయన తెలిపారు. విత్తనం బాగుంటేనే దిగుబడి వస్తుందని కానీ నాణ్యమైన విత్తనాలు తమకు అందాయా లేదా అన్న అయోమయం పరిస్థితిలో ఉన్నారని ఆయన తెలిపారు. రైతు పండించిన విత్తనాన్ని ఆంధ్రప్రదేశ్ విత్తన సేకరణ చేయడం లేదని మార్కెట్లో దొరికే విత్తనాలను కొనుగోలు చేసి విత్తనం నాటితే మొలక వస్తుందో రాదు అని ఆలోచన ముందుగానే రావడం జరుగుతున్నదని ఆయన తెలిపారు. నాణ్యమైన విత్తనాలను పంపిణీ చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో రైతు నష్టపోతాడని ఆయన తెలిపారు. అప్పుల బాధలకు లోనై ఆత్మహత్యలకు దారితీసే అవకాశాలు ఉన్నాయని అని తెలిపారు. కొన్ని విత్తన కంపెనీలు అందమైన ప్యాకేజీలతో రైతులను ఆకర్షించేలా ఉన్నాయా తప్ప, నాణ్యమైన విత్తనాలు ఉండటం లేదన్న విమర్శలు కూడా ఉన్నాయని ఆయన తెలిపారు. మొలక శాతం ఎంత.. విత్తనం నాణ్యత ఉందా లేదా తెలుసుకోకుండానే రైతులు కొనుగోలు చేసి అప్పుల పాలవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. క్షేత్రస్థాయిలో తనిఖీలు లేకపోవడంతో కొంతమంది వ్యాపారస్తులకు ఒక వరంగా మారిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గుండ్రేవుల రిజర్వాయర్ దృష్టి సారించాలని ప్రతి ఏడాది 200 టీఎంసీ నీటిని తుంగభద్ర నుంచి దిగువకు వదలాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. కనీసం ఇరవై టీఎంసీల జలాలు జిల్లా అవసరాలకు వాడుకునే అవకాశం ఉండేదని ఎన్నో సంవత్సరాలుగా ఈ ప్రాజెక్టు నిర్మాణం గురించి ఉద్యమాలు, దీక్షలు, ధర్నాలు చేస్తున్న ప్రభుత్వాలు నిర్మిస్తామని హామీలే తప్ప చేతల్లో చూపించడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రుతుపవనాలు ముందుగా రావడంతో పలు ప్రాంతాల్లో డ్యామ్ గేట్లు ఎత్తివేయడం జరుగుతున్నదని, ఇప్పటికైనా ప్రభుత్వం మేలుకొని గుండ్రేవుల రిజర్వాయర్ పై దృష్టి పెట్టాలని ఆయన కోరారు. బయో ఉత్పత్తులు ఏ మేరకు ఏ పరిమాణంలో ఉన్నాయో వాటి ధరలు ఎంతో కూడా బోర్డులను ఏర్పాటు చేయకపోవడం కొంతమంది వ్యాపారస్తుల నిర్లక్ష్యం బయటపడుతుందన్నారు. ప్రతి ఏడాది నకిలీ బయో ఉత్పత్తులతో రైతులు మోసపోతున్నారని జిల్లాలో నకిలీ బయో ఉత్పత్తుల వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగుతున్నదని కొంతమంది డీలర్లు వ్యాపారస్తులు మాటలకు లొంగి నకిలీ బయో ఉత్పత్తులను కొనుగోలు చేసి నష్టపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు క్రమం తప్పకుండా తనిఖీలు చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించడం మానుకోవాలని ఆయన సూచించారు. వ్యవసాయ శాఖ విజిలెన్స్ అధికారులు సమన్వయంతో పని చేసినప్పుడే లక్ష్యం నెరవేరుతుందని, రైతులకు న్యాయం జరుగుతుందని ఆయన తెలిపారు. బయో ఉత్పత్తులు పట్టుబడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, లైసెన్సులు రద్దు చేస్తున్నామని క్రిమినల్ కేసులు నమోదు చేస్తున్నామని చెప్పడం మినహా ఎన్ని క్రిమినల్ కేసు నమోదు చేశారు చెప్పడం లేదన్నారు. ఈ నకిలీ ఉత్పత్తులపై నిఘా ఉంచాలని దీనిపై రాష్ట్ర ప్రభుత్వానికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కి లేఖలు పంపిస్తున్నానని ఆయన తెలిపారు.

# తాగునీటిని వృథా చేస్తే కొళాయి కనెక్షన్ తొలగింపు

## నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు







**కర్నూలు ప్రతినిధి మే 30 (రిపబ్లిక్ న్యూస్)**
నగరంలో తాగునీటిని ఎవరైనా వృథా చేస్తే సంబంధిత గృహ, వాణిజ్య కొళాయి కనెక్షన్ తొలగించడం జరుగుతుందని నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు స్పష్టం చేశారు. శుక్రవారం ఆయన ప్రకాష్ నగర్, సంకల్‌బాగ్, ధర్మపేట, బిర్లా కాంపౌండ్ తదితర ప్రాంతాల్లో పర్యటించి, పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. ప్రకాశ్ నగర్ నందు మున్సిపల్ తాగునీటితో కొందరు రహదారులను శుభ్రం చేస్తుండడాన్ని గమనించిన కమిషనర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే సంబంధిత గృహాల ట్యాబ్ కనెక్షన్‌లను తొలగించాలని అధికారులను ఆదేశించారు. దీంతో డిఈఈ మనోహర్ రెడ్డి తాగునీటిని వృథా చేస్తున్న ట్యాబ్ కనెక్షన్‌లను తొలగించారు. అదేవిధంగా కమిషనర్ పరిమళ నగర్, ప్రభుత్వ ఆసుపత్రిల్లోని అన్న క్యాంటీన్‌లను పరిశీలించారు. ఆహార నాణ్యత ప్రమాణాలు, శుభ్రత పనులపై ఆరా తీశారు.
ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. నగర ప్రజల కోసం లక్షలాది రూపాయలు వెచ్చించి, నీటిని శుద్ధి చేసి ప్రజలకు అందిస్తున్నామని, అయితే దీనిని కొందరు ఇంటి అవసరాలకు వినియోగించుకోకుండా, వాహనాలను, రహదారులను శుభ్రం చేయడానికి, గార్డెనింగ్‌లకు వాడడం మంచిది కాదన్నారు. ఇది ఏమాత్రం సబబు కాదని, వాటికి ఇతర నీటిని వినియోగించుకోవాలని సూచించారు. నగరంలో వేసవి తీవ్రత ఎలా ఉంటుందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదని, కొన్ని ప్రాంతాల్లో రెండు, మూడు రోజులకు నీటిని అందించిన దాఖలాలు సైతం ఉన్నాయన్నారు. ఇప్పటికి కొన్ని కాలనీలకు ప్రతిరోజూ నీళ్ళు ఇవ్వలేని పరిస్థితిలో ఉన్నామని, దీనిని కొందరు గ్రహించకపోవడం బాధాకరమన్నారు. నీళ్ళు ప్రాణాధారమని, వాటిని వృథా చేస్తే భావితరాలకు కన్నీరే మిగులుతాయన్నారు. ప్రతి పౌరుడు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, తాగునీటిని వాహనాలు, రహదారుల శుభ్రత, గార్డెనింగ్‌లకు వినియోగించరాదని పేర్కొన్నారు. ట్యాబ్‌లను ఓపేన్ చేసి వదిలేయడం, ఇంటి ఓవర్ హెడ్ ట్యాంకులకు ఓవర్ ఫ్లో చేసి నీటిని దుర్వినియోగం పాల్పడినట్లు తమ దృష్టికి వస్తే వారిపై చర్యలు తీసుకుంటామని, ట్యాబ్ కనెక్షన్ తొలగిస్తామని కమిషనర్ హెచ్చరించారు.కార్యక్రమంలో డిఈఈ మనోహర్ రెడ్డి, పారిశుద్ధ్య తనిఖీదారుడు రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహ నిరోధక చట్టం పై అవగాహన సదస్సు






**కర్నూలు ప్రతినిధి మే 30(రిపబ్లిక్ న్యూస్)**
స్టేట్ లీగల్ సర్వీసెస్, అమరావతి ఆదేశాల మేరకు బి. లీలా వెంకట శేషాద్రి, సెక్రటరీ-కం-సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కర్నూలు కర్నూలు కోర్టు కాంపౌండ్ లో గల న్యాయ సేవా సదన్ నందు బాల్య వివాహ నిరోధక చట్టం పై పురోహితులకు, పాస్టర్స్ కు, గవర్నమెంట్ కాజి లకు, టెంపుల్స్ ఏ. ఓ. లకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సదస్సు లో జడ్జి మాట్లాడుతు ఎవరైనా బాల్య వివాహాలు చేయమని మీ దగ్గరికి వస్తే మీరు సంబధిత శాఖ లకు గాని 15100 టోల్ ఫ్రీ నంబర్ కు గాని తెలియ జె స్తే వెంటనే ఆ వివాహాన్ని అపి వేస్తామని తెలిపారు. అలాగే కొత్త చట్టాల ప్రకారం బాల్య వివాహాలు చేసిన వారికి 2 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష కలదని తెలిపారు. ఐసీడీస్ ఆఫీసర్ శారద మాట్టాడుతూ ప్రతి గ్రామములో గ్రామ కమిటీ లు కలవని వారికి బాల్య వివాహ లపై సమాచారం యిస్తే వెంటనే వారు ఆ వివాహన్ని అపి వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ చేస్తారని తెలిపారు. కర్నూలు సీడీపీఓ అనురాధ మాట్టాడుతూ అంగన్వాడీ వర్కర్స్ ఎవరికైనా బాల్య వివాహలపై సమాచారం తెలిస్తే వెంటనే మహిళ పోలీసు లకు మరియు ఐసీడీస్ ఆఫీసర్ లకు సమాచారం ఇవ్వాలని తెలిపారు.వైద్య ఆరోగ్య శాఖ గైనకాలజిస్ట్ డాక్టర్ ఉమాదేవి మాట్లడుతూ చిన్న పిల్లలకు వివాహాలు చేయడం వలన వచ్చే అనారోగ్య సమస్య లను గురించి వివరించారు. మహిళా పోలీస్ యస్. ఐ. కిరణ్ మాట్టాడుతూ బాల్య వివాహాలు చేసిన మరియు చేయించిన వారికి కఠిన శిక్షలు కలవని తెలిపారు. ఆనంతరం బాల్య వివాహ నిరోధక చట్టం పోస్టర్స్ ను విడుదల చేశారు. ఈ సదస్సు లో ఎండోమెంట్ డిపార్ట్మెంట్ ఆఫీసర్స్ మరియు టెంపుల్ ఈవోస్,కర్నూలు నగర బ్రాహ్మణ సంఘము అధ్యక్షులు సందే చంద్ర శేఖర్, ఉపాధ్యక్షులు కంచు గంటల శ్యాంసుందర్, ఖాజీ మౌలానా సయ్యద్ అక్బర్ పాహషా రషది,పాస్టర్ కృపాదానం రాజు, అంగన్వాడి కార్యకర్తలుపాల్గొన్నారు.

# ప్రత్యేక విద్య ఉపాధ్యాయ ఖాళీలన్నిటిని బదిలీల్లో చూపాలి

**నంద్యాల మే 30 (రిపబ్లిక్ న్యూస్) :**
ప్రత్యేక విద్య ఉపాధ్యాయ సహాయకుల పోస్టుల ఖాళీలన్నిటిని బదిలీలలో చూపాలని ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు సుబ్బన్న,మరియు జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ నాయక్ ప్రభుత్వాన్ని కోరారు. ప్రతి మండలానికి ఇటీవలన ఒక ప్రత్యేక ఉపాధ్యాయుడు ఉపాధ్యాయ పోస్టును మంజూరు చేశారు. అయితే ప్రస్తుతము చేపడుతున్న బదిలీలలో ప్రత్యేక ఉపాధ్యాయుల పోస్టులను కేవలము 5 మాత్రమే చూపెడుతున్నారు. దీనివలన బదిలీలు పొందాలనుకునే ఉపాధ్యాయులు నష్టపోతారని వారు తెలిపారు. ఇప్పటికే కొన్ని సంవత్సరాలుగా దూరప్రాంతాలలో పనిచేస్తున్నవారు బదిలీల కొరకు ఎదురు చూస్తున్నారు. అయితే కేవలము 5 పోస్టులనే ఖాళీలుగా చూపించడంతో సీనియర్ ఉపాధ్యాయులు నష్టపోతున్నారు. కావున అధికారులు స్పందించి కొత్తగా మంజూరైన ప్రత్యేక విద్య ఉపాధ్యాయ సహాయ పోస్టులను ఖాళీలుగా చూపించాలని వారు డిమాండ్ చేశారు.అంతేకాకుండా బండి ఆత్మకూరు మండలం సంత చోటూరు గ్రామ ఉన్నత పాఠశాలలోని ప్రత్యేక విద్య ఉపాధ్యాయ సహాయ పోస్టును రద్దు చేయడము సరైనది కాదన్నారు. అక్కడ ప్రస్తుతము 11 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. అంతేకాకుండా బడి బయట అనేకమంది పిల్లలు ఉన్నారు.మండలములో ఒకే ఒక ప్రత్యేక విద్య పాఠశాల సహాయకులు ఉన్నారని, ఆ పోస్టును కూడా రద్దు చేస్తే ఒకరు కూడా ఉండరని వారు పేర్కొన్నారు.
ఎస్టీ ఉపాధ్యాయులను చేర్చాలి
ఇటీవల ప్రకటించిన బయోలాజికల్ సైన్స్,ఫిజికల్ సైన్స్, సోషల్ స్టడీస్ పాఠశాల సహాయకుల పదోన్నతుల సీనియారిటీ లిస్టులలో ఒక్క ఎస్టీ ఉపాధ్యాయుడు కూడా లేకపోవడం గమనార్హం అన్నారు.జీ.వో .ఎం.ఎస్. నెంబర్ 5 ప్రకారము పదోన్నతులలో ఎస్సీ ఎస్టీలకు రిజర్వేషన్ అమలు చేయవలసిఉంది . దీని ప్రకారము 6% ఎస్టి రిజర్వేషన్లు అమలు చేయాలి. కావున ఎస్టీ లను పదోన్నతుల లిస్టులో చేర్చి వారికి న్యాయం చేయాలని వారు కోరారు.

# కూటమి ప్రభుత్వంలో గ్రామాలు అభివృద్ధి పథంలో నడుస్తున్నాయి...

### - ఎం.పి బస్తిపాటి నాగరాజు





**కర్నూలు ప్రతినిధి మే 30(రిపబ్లిక్ న్యూస్):** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి గ్రామీణ ప్రాంతాలన్నీ అభివృద్ధి పథంలో పయనిస్తున్నాయని కర్నూలు ఎం.పి బస్తిపాటి నాగరాజు అన్నారు.. కర్నూలు మండలం రేమట గ్రామంలో నూతనంగా నిర్మించిన ఊరవాకిలిని కే.డి.డి. సి బ్యాంక్ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి ప్రారంభించారు..అనంతరం ఎం.పి నాగరాజు గ్రామంలో పర్యటించి గ్రామ సమస్యల పై ఆరా తీశారు...ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసీపి ప్రభుత్వం పంచాయితీ నిధులను దారి మల్లించి గ్రామాల అభివృద్ధిని గాలికి వదిలేసిందని మండిపడ్డారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పంచాయతీ లకు ప్రత్యేక నిధులు విడుదల చేసి అభివృద్ధి చేస్తుందన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పెద్ద వెంకన్న , గ్రామ టిడిపి నాయకులు ఊరవాకిలి వెంకటేశ్వర్లు , శేఖర్ , రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు ..

# సమస్య పరిష్కరించాలని డిఎస్పీ కి వినతి పత్రం ఇచ్చిన కొసిగి రైతు



**కోసిగి :: ప్రతినిధి మే 30 (రిపబ్లిక్ న్యూస్)**
పొలం సమస్య పరిష్కరించాలని మంత్రాలయం నియోజకవర్గం కొసిగి మండలం కొసిగి కి చెందిన భాదితురాలు ఈరమ్మ కర్నూలు డిఎస్పీ బాబు ప్రసాద్ కు వినతిపత్రం అందించారు. కొసిగి లో సర్వే నెంబర్ 76-ఏ1 లో ఈరమ్మ కు మూడున్నర ఎకరాల పొలం ఉంది. ఈపోలానికి పక్కన ఉన్న నరసయ్యకు చెందిన పొందని ఈరమ్మ తెలిపారు. తమ పోలంలోని హద్దులను దాటి తమపొలంలోకి నరసయ్య వస్తున్నారని ఆమె తెలిపారు. ఈవిషయంలో తమ కుటుంబ సభ్యులపై నరసయ్య దాడికి పాల్పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. దాడి సమయంలో తమను కుక్కలు కాపాడాయన్నారు. తనపై తప్పుడు కేసులు సైతం పెట్టారని ఈరమ్మ తెలిపారు.తమపై దాడి చేసిన వారి నుంచి ప్రాణహాని ఉందని పోలీసులు తమకు న్యాయం చేయాలని కోరారు.

# అంచనాలకు మించి మహానాడు విజయవంతం..

### -శాలివాహన కార్పోరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు




**కర్నూలు ప్రతినిధి మే 30 (రిపబ్లిక్ న్యూస్)**
కడప జిల్లా తెలుగుదేశం పార్టీ అడ్డాగా మారిందని శాలివాహన కార్పోరేషన్ రాష్ట్ర చైర్మన్ రాజేష్ కర్నూలులో అన్నారు. మహానాడు జనసమీకరణ కు సంబంధించి కర్నూలు జిల్లా ఇంచార్జ్ గా రాజేష్ వ్యవహరించారు. మహానాడు కార్యక్రమం విజయవంతం కావడంతో ఆయన కర్నూలు లో మీడియా సమావేశం నిర్వహించారు. ఎప్పుడు జరగనంతగా కడపలో నిర్వహించిన మహానాడు కార్యక్రమం విజయవంతం కావడం సంతోషంగా ఉందన్నారు. మహానాడు సభ విజయవంతం కావడానికి సహకరించిన స్థానిక ఎమ్మెల్యే మాధవి రెడ్డి తో పాటు కడప జిల్లా తెదేపా నేతలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కర్నూలు జిల్లా నుంచి భారీ సంఖ్యలో మాహానాడు సభకు తరలివచ్చారన్నారు. తనకు సహకరించిన మంత్రి టీజీ. భరత్ కు స్థానిక తెదేపా నేతలను రాజేష్ ధన్యవాదాలు తెలిపారు.

### ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా

# పేదలకు అండగా ఉంటున్నాం..

### సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన మంత్రి టీజీ భరత్



**కర్నూల్లో ప్రతినిధి మే 30 (రిపబ్లిక్ న్యూస్)** :ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా పేదలను ఆదుకుంటున్నామని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. కర్నూలు నగరంలోని ఆయన కార్యాలయంలో నలుగురికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కులను ఆయన అందజేశారు. పోడూరి లలిత అనే మహిళకు రూ.1,48,327, దినేష్ కుమార్ కు రూ.2,64,008, సయ్యద్ అంజాద్ బాషా కు రూ.45,700, పూజారి జయలక్ష్మి అనే మహిళకు రూ.15000లు చెక్కులను మంత్రి టీజీ భరత్ అందజేశారు. ఆపద సమయంలో కర్నూలు నియోజకవర్గ ప్రజలను ఆదుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు మంత్రి టీజీ భరత్ కృతజ్ఞతలు తెలిపారు. చెక్కులు అందుకున్న వారు సీఎం చంద్రబాబునాయుడు, మంత్రి టీజీ భరత్ ల మేలు మరిచిపోలేమని సంతోషం వ్యక్తం చేశారు.

# దేశ సమైక్యతను కాపాడుకుందాం..




**పత్తికొండ, :: ప్రతినిధి మే 30 (రిపబ్లిక్ న్యూస్)**
దేశ ప్రజలందరూ మత సామరస్యాన్ని పాటించాలని, దేశ సమగ్రతను కాపాడుకుందామని సిపిఎం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గౌస్ దేశాయ్ పిలుపునిచ్చారు. శుక్రవారం సమైక్యత ర్యాలీ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ సర్కిల్ నుండి నాలుగు స్తంభాల కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు ఈ ర్యాలీకి మండల కార్యదర్శి చక్రాల వెంకటేశ్వర్ రెడ్డి వహించగా ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు రామచంద్రయ్య సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్ మాట్లాడుతూ, దేశంలో మతసామరస్యం లౌకికవాదం ప్రజాస్వామ్యం మీద దాడి జరుగుతుందని అన్నారు. ప్రజలందరూ దీని నుండి బయటపడడానికి ప్రజాస్వామ్యవాదులు అన్ని రాజకీయ పార్టీలు కలిసి మతతత్వం నుండి ఉగ్రవాదం నుండి ఎదుర్కొనే పరిస్థితి దేశంలో ఉందన్నారు. కాబట్టి ప్రజలందరూ ఏకధాటిపై నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ పార్టీ మండల కార్యదర్శి నాగరాజు, కాంగ్రెస్ మండల నాయకులు మహమ్మద్ భాష సిపిఐ మండల కార్యదర్శి రాజ సాహెబ్ మైనార్టీ సంఘం నాయకులు కపిల్ ఇబ్రహీం, కెవిపిఎస్ నాయకులు రమేష్, ఎమ్మార్పీఎస్ నాయకులు రవి, గిరిజన సంఘం నాయకులు భాస్కర్ నాయక్, దళిత సమాఖ్య నాయకులు సీను సర్పంచుల సంఘం నాయకులు కేశవరెడ్డి, ఫర్టిలైజర్స్ సంఘం నాయకులు గాంధీ రెడ్డి, సిపిఎం మండల నాయకులు దస్తగిరి, రంగారెడ్డి, గోపాల్, ప్రజానాట్యమండలి కాశన్న ఎస్ఎఫ్ఐ మాజీ నాయకులు రవిచంద్ర ఇతరులు పాల్గొన్నారు.

# సూపర్ సిక్స్‌కు డూపర్ గా మంగళం

- నేను సీమబిడ్డనంటూనే ద్రోహం చేశావు
- అరాచక రాజ్యంలో గూండారాజ్యం. సాగిస్తున్నావు..
- కరువుకు బాబు బ్రాండ్ అపద్ధాలకు ఆయనే అంబాసిడర్ మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి



**రిపబ్లిక్ న్యూస్, అనంతపురం ( రాప్తాడు ) మే 30 :** మహానాడులో లోకేష్ తగ్గేదేలేదంటున్నాడు. మా గొంతు మేము కోసుకోవడంలో తగ్గేదేలేదన్నట్లు కనిపించింది. ఏడాదిలోనే టిడిపి పరిస్థితి ఆగమ్యగోచరంగా ఉంది. అక్కడికి వచ్చిన వారి కార్యకర్తలు వందకు 75 మంది వారివారి ఎమ్మెల్యేల పై విరుచుకుపడుతున్నారని రాప్తాడు మాజి ఎమ్మెల్యే, నియోజకవర్గం సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి మండిపడ్డారు. శుక్రవారం అనంతపురంలోని వైఎస్సార్‌సిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అధికారంలో నుంచి దిగిపోతున్నామనే బాధ కడప వేదికగా జరిగిన మహానాడులో చంద్రబాబు ప్రసంగంలో స్పష్టంగా కనిపించింది. అందుకే ఆయన వైకుంఠపాలి ఆడకండి అన్నాడు. అంటే వైకుంఠపాలిలాగా మమ్మల్ని మింగవద్దని ప్రజలు కోరుకున్నాడు. నువ్వేమో సూపర్%-%6 పేరుతో అపద్ధాలు చెప్పి ఎక్కడ లేని హామీలన్నీ ఇచ్చి ప్రజలను నమ్మించి ఓట్లు వేయించుకుని గద్దె ఎక్కావు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఏమి చేశావంటే...సంవత్సరం కాలంలో రాష్ట్రాన్ని ఏగతి పట్టించారంటే తెలుగు ప్రజలందరూ తాము దగా పడ్డామనే అభిప్రాయానికి వచ్చారు. టిడిపి, జనసేనతో పాటు ఇతర రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అందరూ ఇదే భావనలో ఉన్నారన్నారు. జగన్‌మోహన్ రెడ్డి తొలి ఏడాది నుంచే హామీ ఇచ్చిన నవరత్నాల పథకాలను అమలు చేస్తూ వచ్చారు. రెండో ఏడాది నుంచి అమలు చేస్తామని చెప్పిన రైతుభరోసా పథకాన్ని కూడా తొలిఏడాదిలోనే అమలు చేశారు. చెప్పిన ప్రతి మాట నిలబెట్టుకుని ఐదేళ్లపాటు సంక్షేమ పథకాలు అమలు చేశారు. ప్రజలను తమ కన్నబిడ్డల్లా చూసుకున్నారు. అనంతరం కోవిడ్ సమయంలో 78 వేల కోట్ల రూపాయలు పన్నుల రాబడి తగ్గిపోయినా, ఖజానా ఖాళీ అయినా ఇచ్చిన తేదీ ప్రకారం సంక్షేమ పథకాలు అమలు చేయడమే కాకుండా ప్రతి ఇంటికీ ఆశా వర్కర్లు, వాలంటీర్లను పంపి మెడిషన్స్ సరఫరా చేశారు. నిత్యావసర సరుకులు అందజేశారు. ప్రతినెలా వెయ్యి రూపాయలు డబ్బులు ఇచ్చారు. గ్రామ, మండల, జిల్లాస్థాయిలో ప్రత్యేక కోవిడ్ ఆస్పత్రులు ఏర్పాటు చేశారు. క్వారంటైన్లు ఏర్పాటు చేశారు. చివరకు దేశ ప్రధాని నరేంద్రమోది సైతం ఒప్పుకునేలా కోవిడ్ సమయంలో రాష్ట్రాన్ని కాపాడారు. దేశానికే ఆదర్శమయ్యారని అన్నారు. మరోవైపు అభివృద్ధి కూడా బ్రహ్మాండంగా చేశారు. ఆర్బర్లు, పోర్టులు నిర్మించారు. మెడికల్ కళాశాలను నిర్మించారు. పోలవరానికి గేట్లు బిగించి ఒక రూపం తీసుకొచ్చారు. వెలిగొండను దాదాపు పూర్తి చేశారు. గండికోట నుంచి చిత్తూరు జిల్లాకు నీరిచ్చేందుకు గాలేరు%-%నగరి ద్వారా హంద్రినీవాకు లింకు చేసే పథకాన్ని తీసుకొచ్చి 2 వేల కోట్లు ఖర్చుకూడా చేశారు. అలాగే సచివాలయాలు, ఆర్‌బికేలు, వెల్‌నెస్‌సెంటర్లు ఇలా అభివృద్ధి చేశారు. ఇలా జగన్ చెప్పుకోవడానికి వంద ఉన్నాయి. మీ ఏడాది కాలంలో చెప్పుకోవడానికి ఏ ఒక్కటైనా ఉందా? ప్రజల చెవుల్లో పూలు పెట్టడం తప్పితే ఏమి చేశారన్నారు

సూపర్ సిక్స్ కు డూపర్ గా మంగళం పాడావు అని అన్నారు. కాని అప్పుడే ఆరు శాసనాలు అంటున్నారు. అన్నీ అమలు చేశానని చంద్రబాబు అంటున్నారు. అల్జీమర్స్ పీక్స్‌కు వెళ్లిందా? లేదంటే కుర్చీని లోకేష్‌బాబు లాక్కొనే టైం వచ్చిందా? అనే అనుమానాలు కలుగుతున్నాయన్నారు. కరెంటు బిల్లులు పెంచనని చెప్పిన చంద్రబాబు తొలి ఆర్నెళ్లలోనే ప్రజల ముక్కు పిండి 1800 కోట్లు వసూళ్లు చేయలేదా? ఇది కనిపించలేదా? డీఎస్సీ పేరుతో నిరుద్యోగులను మోసం చేశాడు. తొలి సంతకం అంటూ చేసిన దానికి విలువ లేకుండా చేశారని మండిపడ్డారు ఉద్యోగులను ఊరించి ఉడికిస్తున్నావు. నిరుద్యోగులంతా ప్రభుత్వంపై ఈరోజు కారాలు, మిరియాలు నూరుతున్నారు. ప్రచార పటోటాలతో, ఆర్భాటాలతో వికృత చేష్టలతో, వికటహాసాలతో వైఎస్సార్‌సిపి కార్యాలయాల కూల్చివేతతో ప్రభుత్వాన్ని మొదులుపెట్టారని అన్నారు. అనంతరావు

మీ ఔరంగజేబు పరిపాలన మెడికల్ కళాశాలల అమ్మకాలతో, సచివాయాలు, ఆర్బీకేలతో రద్దు, వాలంటీర్ల రద్దుతో, వెనుకబడిన ప్రాంతాల తాగు, సాగునీటి ప్రాజెక్టుల రద్దుతో, మహిళా సాధికార వ్యవస్థ రద్దుతో, విద్యార్థుల భవిష్యత్తును చిదిమేస్తూ, ఉన్న ఉద్యోగాలను రద్దు చేస్తూ, నిరుద్యోగులను మోసం చేస్తూ వ్యవస్థలన్నీ నాశనం చేస్తున్నారని తోపుదుర్తి పేర్కొన్నారు. లాఅండ్ ఆర్డర్ అనే పదానికి అర్థమే లేకుండా పోయింది. పోలీసులను గూర్కాలుగా వాడుకుంటున్నారు. అరాచక రాజ్యం, రౌడీ రాజ్యం, గూండారాజ్యం ఏర్పాటు చేశారు. పథకాల కోసం గొంతెత్తితే గొంతుకోస్తారేమోననే భయాన్ని సృష్టించారు. అరాచక రాజ్యంలో గూండారాజ్యం. సాగిస్తున్నావు.

వైఎస్సార్ కాంగ్రెస్ నాయకులను జైళ్లకు పంపి దాన్ని గొప్పలుగా చెప్పుకుంటున్నారు. రెడ్‌బుక్ గురించి గొప్పగా చెప్పుకుంటున్నారు. అధికారం ఇచ్చింది ఇందుకేనా అనే చర్చ ప్రజల్లో మొదలైందన్నారు. సంక్షేమ పథకాల పేరుతో 3 లక్షల కోట్లు నేరుగా జనాలకు ఇచ్చిన జగన్‌మోహన్‌రెడ్డిని ఓడించిన జనాలకు మనం పథకాలు ఎందుకివ్వాలనే ఆలోచనలో చంద్రబాబు ఉన్నారు. అందుకే తాము పెట్టుబడులు పెట్టినా, తాము భూములు కొన్న అమరావతి ప్రాంతంలో 2 లక్షల కోట్లు ప్రజల సంపదను పెట్టుబడి పెట్టేందుకు సిద్ధమవుతున్నారు. 6 కంపెనీలకు లక్ష కోట్లు పనులిచ్చారు. వారిద్వారా సగం డబ్బును దొబ్బే కార్యక్రమాన్ని చేస్తున్నారని మండిపడ్డారు. గండికోట నంచి గాలేరు%-%నగరి ద్వారా చిత్తూరు జిల్లాకు 20 టిఎంసిల నీళ్లు తీసుకెళ్లేందుకు జగన్‌మోహన్‌రెడ్డి ఒక పథకం తీసుకొచ్చి సగానికి పైగా పనులు చేస్తే అలాంటి ప్రాజెక్ట్‌ను చంద్రబాబు రద్దుపరిచాడు. హంద్రినీవా మొదటిదశను 6300 క్యూసెక్కులకు వెడల్పు చేసి 23 టిఎంసిల నీటిని అదనంగా తీసుకొచ్చే పనులను ప్రారంభిస్తే ఆ ప్రాజెక్ట్‌ను రద్దు చేశారు. ఈ ప్రాంత ప్రజలకు దాదాపు 43 టిఎంసిలను నష్టం చేకూర్చారు చంద్రబాబు. ఇలాంటి చంద్రబాబు కడపకు వచ్చిన నేను రాయలసీమ బిడ్డనా, రాజశేఖర్‌రెడ్డి రాయలసీమ బిడ్డనా అని అంటున్నాడు. నువ్వు రాయలసీమ బిడ్డవు కాదు రాయలసీమ ద్రోహివి. రాయలసీమ అంటే రాజశేఖర్‌రెడ్డి అడ్డా. ఇప్పటికైనా మీరు సొంత డబ్బాలు కొట్టుకోవడం మానండి. రాయలసీమ ప్రజలు తిరగబడే రోజులు వస్తున్నాయి. ఈ ప్రాంత ప్రజలంతా జగన్‌మోహన్‌రెడ్డి వెంట కవాతు నిర్వహించనున్నారు. రాయసీమకు అన్యాయం చేయాలని చూస్తే చంద్రబాబు ఖబడ్దార్. మీరు గద్దె దిగడం ఖాయమన్నారు.

## చుక్కల భూముల సమస్యల పరిష్కారానికి చర్యలు

**-జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్**





**రిపబ్లిక్ న్యూస్, అనంతపురం కలెక్టరేట్ మే 30 :** కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో శుక్రవారం జిల్లాస్థాయి డాటెడ్ ల్యాండ్స్ కమిటీ, డిఎల్సి, డిఎల్ఎస్సి సమావేశాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిషేధిత జాబితాలో ఉన్న డాటెడ్ ల్యాండ్స్ ని, 22ఏ భూములను తొలగించేందుకు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్)వస్తున్న అర్జీలకు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో 22ఏకు సంబంధించి 16 క్లెయిమ్స్ ని విచారించడం జరగగా, డాటెడ్ ల్యాండ్స్ కి సంబంధించి 31 దరఖాస్తుల పై సమావేశం నిర్వహించారు. ఆయా దరఖాస్తులకు సంబంధించి విచారించి నిబంధనల ప్రకారం అన్ని వివరాలు సక్రమంగా ఉన్నవి ఆమోదించగా, పూర్తి వివరాలు సరిగా లేనివాటికి సంబంధించి పునః పరిశీలించాలన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నారాయణ్ శర్మ, డిఆర్ఓ ఏ.మాలోల, ఆర్డీఓలు కేశవనాయుడు, వసంతబాబు, ఆర్బిఎస్కె శ్రీనివాస్, కలెక్టరేట్ ఈ సెక్షన్ సూపరింటెండెంట్ రియాజుద్దీన్, వివిధ మండలాల తహసీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

## సంజీవరెడ్డి స్టేడియానికి విముక్తి

**ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్**

**రిపబ్లిక్ న్యూస్, అనంతపురం అర్బన్ మే 30 :** జిల్లా వ్యాప్తంగా ఉండే క్రీడాకారుల క్రీడా సాధనకు నీలం సంజీవరెడ్డి స్టేడియం ఎంతగానో ఉపయోగపడుతూ వచ్చిందన్నారు. అనంతరం అమర జవాన్ మురళి నాయక్ లాంటి అనేక మంది వివిధ ప్రభుత్వ శాఖల్లో పని చేస్తున్నవారు ఈ క్రీడా ప్రాంగణంలో సాధన చేసిన వారే అని అన్నారు. కొత్తగా డీఎస్పీగా విధులు చేపట్టిన కోటిరెడ్డి ఉన్నతాధికారుల ప్రమేయం లేకుండానే క్రీడాకారులకు గ్రౌండ్ లోకి అనుమతిని నిలిపివేశారు. దీనిపై క్రీడాకారులు పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహించారు. చివరకు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ దృష్టికి క్రీడాకారులు తీసుకొచ్చారు. నీలం సంజీవరెడ్డి స్టేడియం,పోలీస్ ట్రైనింగ్ కాలేజ్ పరిధిలోకి వస్తుందని, క్రీడాకారులను అనుమతించే ప్రసక్తేలేదని డిఎస్పి తెలియజేశారు. ఈ విషయం నగరంలో చర్చనీయాంశంగా మారింది..ఎమ్మెల్యే ఈ విషయాన్ని చాలా సీరియస్ గా తీసుకున్నారు. హెూం శాఖామంత్రి వంగలపూడి అనితతో క్రీడా సంఘాల నాయకులు మచ్చా రామలింగారెడ్డి, రుద్రముని, మోహన్ , వాలీబాల్ గౌస్ తో మాట్లాడించారు... అయినా ఫలితం శూన్యం

**ఎమ్మెల్యే ఊరుకుంటారా ?**

ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్ పట్టుదల కలిగిన వ్యక్తి... నగర ప్రజలకు ఏమి హామీ ఇస్తారో ఆ హామీ నెరవేర్చకుండా ఆయనకు కంటిమీద కునుకు కూడా రాదు. శాప్ చైర్మన్ రవి నాయుడు, ఎమ్మెల్యే దగ్గుపాటి కలిసి నీలం సంజీవరెడ్డి స్టేడియంలో క్రీడాకారులు అనుమతించేలా పోలీస్ ఉన్నతాధికారుల పై ఒత్తిడి తెచ్చారు. ఈ క్రమంలో ఒక్క వాలీబాల్ మినహా మిగిలిన క్రీడలకు అనుమతిస్తూ పోలీస్ ట్రైనింగ్ కాలేజ్ అధికారులు ఆదేశాలు ఇచ్చారు. ఎమ్మెల్యే మాత్రం సంజీవరెడ్డి స్టేడియం పై పిటిసి పెత్తనం ఉండరాదని గట్టిగా వాదించారు. ఈ క్రమంలోనే మంత్రి నారా లోకేష్ దృష్టికి నగర క్రీడాభిమానులు స్టేడియంలో ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యే దగ్గుపాటి తీసుకువచ్చారు. దాదాపు 50 సంవత్సరాలుగా ఎంతో మంది క్రీడాకారులను అందించిన నీలం



సంజీవరెడ్డి స్టేడియంను యధాతథ స్థితిలో ఉంచాలని కోరారు. ఎన్నో ఏళ్లుగా క్రీడాకారులు డిమాండ్ ను మంత్రి లోకేష్ అంగీకరించేలా ఒప్పించగలిగారన్నారు. దీంతో డిజిపి కార్యాలయం నుండి వాలీబాల్, కబడ్డీ, క్రికెట్ తదితర క్రీడలపై ఎటువంటి ఆంక్షలు విధించవద్దని స్థానిక పిటిసి అధికారులకు ఆదేశాలు అందాయి..థిస్ ప్రాపర్టీ బిలాంగ్స్ టు పిటిసి అనే అక్షర బోర్డును కూడా తొలగించాలని ఆ ఉత్తర్వులో స్పష్టంగా తెలియజేశారు. ఇకనుండి అధికారుల పెత్తనం ఉండదని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కు పిటిసి క్రీడా మైదానానికి వచ్చే క్రీడాకారులకు తెలియజేశారు. దీంతో వారి ఆనందానికి అవధులు లేవు.

**డిఎస్పీ నే బదిలీ చేయించిన ఎమ్మెల్యే**

అనంతపురం పిటిసి ఇన్చార్జి ప్రిన్సిపల్ గా విధులు చేపట్టిన కోటిరెడ్డి వచ్చి రావడంతోనే నీలం సంజీవరెడ్డి స్టేడియంలోకి క్రీడాకారులను అనుమతించకుండా వివాదాస్పద నిర్ణయాలు తీసుకున్నారు. ఆయన నియంతృత్వ పోకడలతోనే క్రీడాకారుల్లో ఆగ్రహ జ్వాలలు వచ్చాయని గ్రహించిన ఎమ్మెల్యే దగ్గుపాటి వెంటనే ఆయనను బదిలీ చేయించారు క్రీడాకారుల పట్ల కక్షపూరితంగా వ్యవహరిస్తున్న వివాదాస్పద డిఎస్పి కోటిరెడ్డిని బదిలీ చేయించడంతో క్రీడాకారుల్లో ఆనందోత్సవాలు వ్యక్తమయ్యాయి. స్వతహాగా క్రీడాకారుడైన ఎమ్మెల్యే దగ్గుపాటి. క్రీడాకారుల సమస్యలను ఎందాకైనా తీసుకెళ్లి పరిష్కరిస్తాడనడంలో ఇదో మచ్చుతునక అని చెప్పక తప్పదు.

## సీజనల్ వ్యాధుల పై అవగాహన ర్యాలీ

**వైద్యాధికారి డాక్టర్ ఎం పుష్ప**

**రిపబ్లిక్ న్యూస్, అనంతపురం ( ఉరవకొండ ) మే 30 :** విడపనకల్లు మండల కేంద్రంలో వైద్యాధికారి డాక్టర్ ఎం పుష్ప ఆధ్వర్యంలో శుక్రవారం ఫ్రైడే డ్రై డే కార్యక్రమాలు నిర్వహించారు. జాతీయ కీటక జనిత వ్యాధుల నియంత్రణ కార్యక్రమం సందర్భంగా గ్రామంలో ఇంటింటికి శుక్రవారం కరపత్రాలను వైద్యారోగ్య సిబ్బంది మలేరియా సబ్ యూనిట్ అధికారి బత్తుల కోదండరాంరెడ్డితో కలిసి పంపిణీ చేశారు దోమ కాటు ప్రమాదకరమని దానివల్ల మలేరియా డెంగ్యూ చికెన్ గున్యా మెదడువాపు బోదకాలు వ్యాధి వంటి వ్యాధులు వస్తున్నాయని వ్యాధులు వచ్చిన తర్వాత కంటే రాకుండా నివారణ చర్యలు తీసుకోవడమే ముఖ్యమన్నారు గ్రామంలో సీజనల్ వ్యాధుల పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రజలకు అవగాహన సమావేశం ద్వారా కోదండరాం రెడ్డి పలు విషయాలను తెలియజేశారు. మురికి కాలువలలో ప్రజలు చెత్తాచెదారం వేయకూడదని మురికి నీరు ఎప్పుడు పారునట్లు చూడాలన్నారు. మీ ఇంటి పరిసరాలలో పనికిరాని పడవేసిన తొట్లు డబ్బాలు




టైర్లు కొబ్బరి చిప్పలు మొదలకు వాటిలో వర్షపు నీరు చేరి దోమల ఉత్పత్తి జరుగునని అలాంటి వాటిని వెంటనే తొలగించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు ప్రతి శుక్రవారం తప్పనిసరిగా డ్రైడే పాటించి అన్ని నీటి నిల్వలను శుక్రవారం శుభ్రపరిచి తిరిగి నీరు నింపుకోవాలన్నారు పనికిరాని వాడని వస్తువులను ఇంటిపైన ఇంటి పరిసరాల పైన లేకుండా షెడ్లు , గోడౌన్లో స్టోర్ రూమ్లలో ఉంచుకోవాలని సూచించారు ఇంటి పరిసరాలలో పిచ్చి మొక్కలను కంప చెట్లను నీటి నిల్వ వంటి వాటిని పూర్తిగా తొలగించవలన్నారు. దోమల బెడద నుండి ప్రజలు రక్షణ పొందుటకు గాను తప్పనిసరిగా దోమతెరలు వాడవలనన్నారు త్వరలోనే మండలంలోని అన్ని గ్రామాలలో లో లైనింగ్ ఏరియాలను గుర్తించి దోమ లార్వాను నివారించుటకై గంబుషియా చాపలను వదులుతామన్నారు జిల్లా అధికారుల ఆదేశాల మేరకు జూన్ నెలలో మలేరియా వ్యతిరేక మాసరోత్సవం సందర్భంగా గ్రామ పంచాయతీలలో దోమలను నిర్మూలిద్దాం దోమల ద్వారా వచ్చే వ్యాధులను నివారిద్దాం అంటూ ప్రతిరోజూ ఒక గ్రామపంచాయతీలో వైద్య ఆరోగ్య సిబ్బంది గ్రామ సచివాలయ సిబ్బంది అంగన్వాడి సిబ్బందితో కలిసి మండల స్థాయి అధికారులతో అవగాహన ర్యాలీ కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ మస్రద్దు జోహా హెల్త్ సూపర్వైజర్ కేసి మునెమ్మ ల్యాబ్ టెక్నీషియన్ ఎస్ కె నూర్ భాషా, కే నీలోఫర్ ఫార్మసిస్ట్,వి.సరళ,ఆశ కార్యకర్తలు ,అంగన్వాడి అధికారులు, గ్రామ సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట

**చట్టాలు పౌర హక్కుల పై అవగాహన**

**సి ఐ, ఎస్ఐ లు వాహనాల విస్తృత తనిఖీ**






**రిపబ్లిక్ న్యూస్, అనంతపురం క్రైమ్ మే 30 :** జిల్లా ఎస్పీ జగదీష్ ఐ పి ఎస్ ఆదేశాల మేరకు జిల్లాలో అన్ని మున్సిపల్ పట్టణాలు, మండల కేంద్రాలలోని కూడళ్ళు జాతీయ రహదారులపై ప్రవేశ, నిష్క్రమణ ప్రాంతాలలో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు సి ఐ లు ,ఎస్ ఐ లు విస్తృతంగా వాహనాలు తనిఖీలు చేపట్టారు. అందులో భాగంగా ద్విచక్రవాహనం నడిపేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సెల్ ఫోన్ లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదని మద్యం సేవించి వాహనాలు నడపరాదన్నారు. పరిమితికి మించి ప్రయాణీకులను ఆటోలలో తరలిస్తే చర్యలు తప్పవని సూచించారు. రోడ్డు భద్రత నియమాల ఉల్లంఘనల పై పోలీసుల చర్యలు చేపట్టారు. మైనర్ల వాహనాలు నడిపి రోడ్డు ప్రమాదాల బారిన పడే అవకాశం ఉంది. కావున తల్లి దండ్రులు వారిపై నిఘా ఉంచి మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని పోలీసులు తెలియజేశారు .అనంతరం అతివేగం, ట్రిపుల్ రైడింగ్, మైనర్ డ్రైవింగ్, ఓవర్‌లోడింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్, సెల్ ఫోన్ డ్రైవింగ్, ఆటో సైడ్ సిట్టింగ్, డెఫెక్టివ్ నంబర్ ప్లేట్స్, అనధికార పార్కింగ్ మొదలైన ఉల్లంఘనలకు జరిమానాలు విధిస్తామన్నారు.



**పౌర హక్కుల దినోత్సవం**

జిల్లాలో ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా పోలీసులు శుక్రవారం " సివిల్ రైట్స్ డే " ( పౌర హక్కుల దినోత్సవం) ను నిర్వహించారు. ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో సంబంధిత సి.ఐ లు, ఎస్సైల ఆధ్వర్యంలో పోలీసులు, రెవెన్యూ అధికారులు తో కలిసి రాజ్యాంగంలోని చట్టాలు, పౌర హక్కుల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## హక్కులపై అవగాహన అవసరం

**డి వి ఎం సి మెంబర్ సోదినపల్లి రామాంజనేయులు**

**రిపబ్లిక్ న్యూస్ , శ్రీ సత్య సాయి ( కొత్తచెరువు ) మే 30** కుల మత భేదాలు లేకుండా ప్రజలందరూ సమానమేనని డి వి ఎం సి మెంబర్ సోదినపల్లి రామాంజనేయులు అన్నారు. శుక్రవారం పౌర హక్కుల దినోత్సవ సందర్భంగా కొత్త చెరువు మండల కేంద్రంలోని ఆర్ డి టి స్కూల్ నందు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సోదినపల్లి రామాంజనేయులు మాట్లాడుతూచట్టాలపై ప్రజలందరూ అవాగాహన పెంచుకోవాలన్నారు..ప్రజలందరూ కులమతాలకు తావు లేకుండా కలిసిమెలిసి జీవించాలన్నారు. నెంబర్ గంగాధర్ మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరూ అన్నదమ్ముల కలిసిమెలిసి ఉండాలన్నారు. పౌరులకు ఉన్న హక్కులు చట్టాల గురించి తెలుసుకోవాలన్నారు. సూపర్వైజర్ మాట్లాడుతూ బాల్య వివాహాలు నియంత్రించాలని అన్నారు. అంగన్వాడీ సెంటర్లలో ఇచ్చే పౌష్టిక ఆహారాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. సంవత్సరాలు గడిచినా ప్రజల్లో చైతన్యం రాలేదని సమాజంలో చట్టాలు అందరికీ సమానమన్నారు. చట్టాలపై ప్రజలు అవగాహన కలిగి ఉంటే సమస్యల్లో నుంచి బయటపడవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిఎంసి మెంబర్ రామాంజనేయులు, గ్రామ సర్పంచ్ రాధా నాగరాజు,డివిఎంసీ మెంబర్ గంగాధర్, ఐ సి డి ఎస్ సూపర్వైజర్ సి పుష్పలత, వి ఆర్ ఎ గంగాధర్,వి ఆర్ ఓ నజీర్, ముత్యాలప్ప, గ్రామ ప్రజలు తదితరులు



పాల్గొన్నారు

**హక్కులకు భంగం కలిగించవద్దు**

బుక్కపట్నం మండలంలోని బుచ్చయ్యగారి పల్లి లో శుక్రవారం ఆర్డిటి స్కూల్ నందు పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. సమాజంలో ఎవరి హక్కులను భంగం కలిగించద్దని డి వి ఎం సి మెంబర్ సోదినపల్లి రామాంజనేయులు అన్నారు. పౌర హక్కులకు భంగం కలిగించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. కుల వివక్ష, అంటరానితనాన్ని నిర్మూలించాలని, అన్ని కులాలు, వర్గాల వారు సోదరభావంతో మెలగాలని సూచించారు. మండల తహసిల్దార్ మాట్లాడుతూ బడి, గుడి అందరికీ సమానమేనని, వాటిల్లోకి ఎవరైనా పోవచ్చని తెలిపారు.



కులమతాలకు అతీతంగా కలిసి ఉంటేనే పౌరహక్కులను సమా నంగా అందరూ అనుభవిస్తారని అన్నారు. సమాజంలో కుల వివక్షను రూపుమాపేందుకు ప్రతొక్కరూ కృషిచేయాలన్నారు. దళితులు రాజకీయంగా, ఆర్థికంగా ఎదిగేందుకు తోటి వారు సహకరిం చాలన్నారు. అన్ని గ్రామాల్లో పౌరహక్కుల దినోత్సవాన్ని జరుపుకొని ప్రజల్లో చైతన్యం తీసుకురా వాలని అధికారులు, ప్రజా ప్రతినిధులను కోరారు. పౌరుల హక్కులు, చట్టాల గురించి తెలుసుకోవాలన్నారు. బడీడు పిల్లలు పాఠశాలల్లోనే ఉండాలని, పిల్లలను పనుల్లో పెట్టినా, పెట్టుకున్నా కేసులు నమోదు చేస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ షాబుద్దీన్, ఈ ఓ ఆర్ డి అశోక్ కుమార్ రెడ్డి, డిప్యూటీ తాసిల్దార్, వి ఆర్ ఓ లు సుధాకర్, మల్లికార్జున, అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మే 31న ఎన్‌టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ

**-జిల్లాలో 2,27,786 పెన్షన్లకు రూ. 98.11 కోట్లు విడుదల**

**- పేదల సేవలో స్ఫూర్తికి అనుగుణంగా పంపిణీ చేపట్టండి**

**- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

**ఎన్ టి ఆర్ జిల్లా ప్రతినిధి, మే 30 (రిపబ్లిక్ న్యూస్)**



జూన్ 1వ తేదీ ఆదివారం కావడంతో ఈ నెల 31వ తేదీనే ఎన్‌టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ చేపట్టడం జరుగుతుందని.. పేదల సేవలో స్ఫూర్తికి అనుగుణంగా పెన్షన్లను పంపిణీ చేయాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధికారులను ఆదేశించారు.జిల్లాలో మే 31న చేపట్టే ఎన్‌టీఆర్ భరోసా పెన్షన్ల కింద 2,27,786 పెన్షన్లకు దాదాపు రూ. 98.11 కోట్లు పంపిణీ చేయడం జరుగుతుందని.. క్షేత్రస్థాయిలో అధికారులు సమన్వయంతో పనిచేసి ఇళ్ల వద్ద పెన్షన్ల పంపిణీ సజావుగా సాగేలా కృషిచేయాలన్నారు. శుక్రవారం కలెక్టర్ లక్ష్మీశ.. డీఆర్‌డీఏ పీడీ, ఆర్‌డీవోలు, మునిసిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలతో ఎన్‌టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీపై టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. పేదల సేవలో.. స్ఫూర్తికి అనుగుణంగా పెన్షన్ల పంపిణీ ప్రక్రియను విజయవంతంగా పూర్తిచేసేందుకు సూచనలు చేశారు. ఎక్కడా ఎలాంటి లోటుపాట్లు లేకుండా పెన్షన్ల పంపిణీ జరిగేలా చూడాలన్నారు. పంపిణీ సమయంలో ఇబ్బందిలేకుండా ఉండేందుకు పెన్షన్ రకాన్నిబట్టి నగదు మొత్తాన్ని బండిల్‌గా సిద్ధం చేసుకోవాలన్నారు. ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా ఉండేందుకు నియోజకవర్గ, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు పంపిణీ ప్రక్రియను పర్యవేక్షించాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు.టెలీకాన్ఫరెన్స్‌లో డీఆర్‌డీఏ పీడీ ఏఎన్‌వీ నాంచారరావు, విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య, తిరువూరు ఆర్‌డీవో కె.మాధురి, నందిగామ ఆర్‌డీవో కె.బాలకృష్ణ, మునిసిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

## నందిగామ ఏరియా ప్రభుత్వ వైద్యశాల లో

# ఒకే కాన్పు లో కవల పిల్లలు సాధారణ జననం

**మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ పుట్టిన రోజు న కవల పిల్లలు జన్మించడం ఎంతో సంతోషంగా ఉందన్న తల్లిదండ్రులు ...**

**వైద్యశాల చైర్మన్ ఏపూరి నాగేశ్వరరావు**

**యన్ టి ఆర్ జిల్లా నందిగామ మే 30(రిపబ్లిక్ న్యూస్)**









ఎన్టీఆర్ జిల్లా నందిగామ పట్టణం లో గల ఏరియా ప్రభుత్వ వైద్యశాల లో బుధవారం రోజున చందర్లపాడు మండలం కోనాయ పాలెం గ్రామానికి చెందిన కంభంపాటి భవాని W/O కంభంపాటి కిషోర్ దంపతులకు ఒకే కాన్పు లో ఇద్దరు మగ కవల పిల్లలు సాధారణ జననం జరిగింది.ఈ సందర్భంగా ఏరియా వైద్యశాల చైర్మన్ ఏపూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ మహానాయకుడు మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్. పుట్టినరోజున ఇద్దరు మగ కవల పిల్లలు సాధారణ జననం జరగడం ఎంతో సంతోషంగా ఉందని వీరు నిరుపేద కుటుంబానికి చెందిన వారని అయినా కూడా మా వైద్య బృందం ఎంతో చక్కగా వైద్య సేవలు అందించారని వైద్య బృందాన్ని అభినందిస్తున్నానని అన్నారు. గతంలో కూడా నేను చైర్మెన్ గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఇదే ఏరియా వైద్యశాలలో నిరుపేదల దంపతులకు సాదారణ జననం తో కవల పిల్లలు జన్మించటం, వారికి నేనే కొంత ఆర్థిక సహాయం చేశానని అన్నారు. తాను చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన నాటి నుండి గతం కన్నా మిన్నగా వైద్యశాలలో సాధారణమైన ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించే విషయంలో ఎన్నో మార్పులు చేర్పులు తీసుకురావడం జరిగిందని అన్నారు. తల్లిదండ్రులు మాట్లాడుతూ ఎన్టీఆర్. జయంతి రోజున మగ కవల పిల్లలు జన్మించటం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు.ఈ కార్యక్రమం లో సూపరింటెండెంట్ డాక్టర్. సత్యనారాయణ , సీనియర్ గైనకాలజిస్ట్ లు డాక్టర్.సీతారావమ్మ , డాక్టర్. మాధవి లత, డాక్టర్ శిరీష , హెడ్ నర్స్ సునీత, నర్సులు స్వప్న , జో త్స్న , తనూజ, తదితరులు పాల్గొన్నారు.

## కడప-మహానాడుకు వెళ్లి తిరుగు ప్రయాణంలో దారి తప్పి కనబడకుండా పోయిన తెదేపా కార్యకర్త

**కుప్పం మే,30 (రిపబ్లిక్ న్యూస్)**



కుప్పం నియోజకవర్గం, రామకుప్పం మండలం సింగసముద్రం పంచాయతీకి చెందిన సింగసముద్ర గ్రామ నివాసి సుబ్బన్న అలియాస్ (తిప్పన్న) కడప నడిబొడ్డున జరిగిన మహానాడుకు వెళ్లి తిరిగి వచ్చే క్రమంలో దారి తెలియక మిస్సయ్యారు. ఇతనిని చివరి సారిగా మహానాడులోనే చూసినట్టు సమాచారం ఆయన ఆచూకి తెలిసినవారు లేదా ఎక్కడైనా చూశారనిపించినవారు, దయచేసి వెంటనే కిందినంబర్లకుసంప్రదించగలరు. 1.మునస్వామి 96762 24044 2.కృష్ణ 91773 742453.గిరిదాసు 93900 46211

## కంచికచర్ల విత్తనాల దుకాణాల్లో ఆకస్మిక తనికీలు చేసిన వ్యవసాయ శాఖ అధికారి విజయ్ కుమార్.

**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, మే 30(రిపబ్లిక్ న్యూస్)**



కంచికచర్ల లో ఉన్న విత్తనాల దుకాణాలను కంచికచర్ల మండల వ్యవసాయ శాఖ అధికారి విజయ్ కుమార్ శు క్రవారం తనిఖీ చేశారు. డూప్లికేట్ విత్తనాలు లేదా ఇతరత్రా అనధికారికంగా విత్తనాలు నిల్వ చేశారా లేదా అని పరిశీలించారు. స్టాకు రిజిస్టర్లు విత్తనాలు స్టాకు సక్రమంగా ఉన్నాయా లేవా పరిశీలించారు , స్టాకు రిజిస్టర్ లో నిల్వ ఉన్న స్టాకు అన్ని సక్రమంగానే ఉన్నాయని తెలియజేశారు ప్రతిరోజు స్టాకు బోర్డు ఉండాలి, పత్తి, మొక్కజొన్న, పెసలు, కందులు, మినుములు ఇతర విత్తనాలు దుకాణాలలో నిండుగా ఉన్నాయి. ప్రభుత్వం నిర్దేశించిన ధరలకు మాత్రమే విత్తనాలను అమ్మాలని అత్యధిక ధరలకు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని వ్యవసాయ అధికారి హెచ్చరించారు. రైతులు విత్తనాల దుకాణాల్లో కొనేటప్పుడు కచ్చితంగా బిల్లులు తీసుకోవాలి , ఎమ్మార్పీ రేట్లు కన్నా ఎక్కువ అమ్మితే విత్తనాల దుకాణాలపై శాఖా పరమైన చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు .కంచికచర్ల లో గల అన్ని విత్తన దుకాణాలను ఆయన పరిశీలించారు.

## నందిగామ జనసేన పార్టీ ప్రధాన కార్యాలయంలో ప్రజల నుండి అర్జీల స్వీకరణ.





**ఎన్ టి ఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, మే 30(రిపబ్లిక్ న్యూస్):** నందిగామ నియోజకవర్గం జనసేన పార్టీ ప్రధాన కార్యాలయం, నందిగామలో శుక్రవారం జనసేన పార్టీ సమన్వయకర్త శ్రీమతి తంబళ్ళపల్లి రమాదేవి గారి ఆదేశాల మేరకు నిర్వహించిన జనంతో జనసేన కార్యక్రమంలో భాగంగా 5వ రోజు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వారు తమ సమస్యల్ని తెలియచేశారు. వీరి నుంచి నందిగామ నియోజకవర్గం వీరమహిళలు కొట్టె వెంకట నర్సమ్మ గారు,చలమల సౌందర్య గారు, ముత్యాల రోజరమణి గారు అర్జీలు స్వీకరించారు.

## ముద్దనపల్లి గ్రామ సచివాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఉమ్మడి చిత్తూరు జిల్లాపరిషత్ చైర్మన్



**రామకుప్పం మే,30(రిపబ్లిక్) న్యూస్.**

రామకుప్పం మండలం ముద్దనపల్లి గ్రామ సచివాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఉమ్మడి చిత్తూరు జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ గోవిందప్ప శ్రీనివాసులుతాగునీరు మరియు రైస్ కార్డులకు సంబంధించి ఫిర్యాదులను తనిఖీ చేసి వెంటనే పరిష్కరించాలని తెలిపారు అనంతరం సచివాలయ పరిధిలోని గ్రామాలకు సంబంధించిన ప్రజల నుంచి ఏ సమస్య వచ్చినా దానికి సంబంధించిన శాఖకు అనుసంధానం చేసి పరిష్కరించాలని తెలిపారు.!!

## పెండింగ్ సమస్యలు పరిష్కరించండి

**రెస్కో ఎండి కి విన్నవించిన వినియోగదారులు**



**కుప్పం, మే30(రిపబ్లిక్)న్యూస్** రెస్కోలో దీర్ఘకాలికంగా ఉన్న పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని వినియోగదారులు విన్నవించారు. రెస్కో ఎండి సోమశేఖర్, ప్రాజెక్ట్ ఆఫీసర్ మదన్మోహన్ తదితరులు ఈనెల 31న ఉద్యోగ విరమణ చేయనున్న సందర్భంగా వినియోగదారులు ఈ సూచన చేసినట్టు సమాచారం. ఉద్యోగులు, ఉద్యోగ సంఘాల నేతలతో రెస్కో యాజమాన్యం సమస్యలపై చర్చించి అనుకూలమైన నిర్ణయాలు తీసుకుంటే భవిష్యత్తు తరాలకు ఉపయోగకరంగా ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రెస్కో పరిపాలనలో తమదైన మార్కు చూపించి కొంతకాలం ఇక్కడ పనిచేసినటువంటి అధికారులకు మాత్రమే సిబ్బంది, ఉద్యోగుల సమస్యలు స్పష్టంగా తెలిసి ఉంటాయి కనుక వీటిపై పరిష్కరించే అవకాశం కూడా ఈ అధికారులకు ఉంటుందనే అభిప్రాయం వినియోగదారులు వ్యక్తపరిచారు. అలాగే నూతన ఎండిగా ఎస్పీడీసీఎల్ నుంచి అధికారి ఎండిగా రానున్నట్లు విశ్వసినియంగా తెలిసింది. ఈ నేపథ్యంలో ఉద్యోగులు, వినియోగదారులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి పరిష్కరించాలని కోరారు.

## బార్ ఫెడరేషన్ పిలుపుమేరకు కోర్టు విధులను బహిష్కరించిన నందిగామ న్యాయవాదులు.

**ఎన్ టి ఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, మే 30(రిపబ్లిక్ న్యూస్)**



కృష్ణాజిల్లా బార్ ఫెడరేషన్ పిలుపుమేరకునందిగామ బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు వరదబోయిన విజయకుమార్ ఆధ్వర్యంలో నందిగామ న్యాయవాదులు కోర్టు విధులను బహిష్కరించినారు. ఈ సందర్భంగా న్యాయవాదులు మాట్లాడుతూ సభ్య సమాజం తలదించుకునే విధంగా వ్యవహరించిన తెనాలి పోలీసులపై కఠిన చర్యలు తీసుకోవాలని, చట్టాలను సమర్థవంతంగా అమలు చేయాల్సిన పోలీసులే బజారు రౌడీల ప్రవర్తించి అడ్వకేట్ జాన్ విక్టర్ ను మరియు కరీముల్లా, రాకేష్ అనువారుల పై ఘోరముగా, దారుణంగా కనికరం లేకుండా కొట్టిన పోలీసులు పై కఠిన చర్యలు తీసుకోవాలని, అటువంటివారు పోలీసు వ్యవస్థకు మాయని మచ్చ లాంటివారని, అమానుషంగా కొట్టిన పోలీసులను సస్పెండ్ చేసి వారిపై కూడా కేసు నమోదు చేయాలని, బాధితులకు రక్షణ కల్పించి, వారికి రాష్ట్ర ప్రభుత్వ తక్షణ సహాయం అందించాలని. బాధితులు నిజంగా తప్పు చేసి ఉంటే చట్టపరంగా కోర్టులో ప్రవేశపెట్టి ఉంటే బాగుండేదని, సమాజంలో పోలీసు వ్యవస్థ అంటే ఎంతో ఉన్నతమైన వ్యవస్థని, అటువంటి వ్యవస్థపై ప్రజలకు విశ్వాసం లేకుండా చేస్తున్న ఇటువంటి పోలీసులు వలన పోలీసు వ్యవస్థకు చెడ్డ పేరు వస్తుందని తెలిపారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సహాయ కార్యదర్శి ఉప్పులూరి డేవిడ్ రాజ్, మాజీ బార్ అధ్యక్షులు చిరుమామిళ్ల శ్రీనివాసరావు, దర్శి అర్జున్, దాదా హుస్సేన్, పాల్ ప్రసాద్ బాబు, వేల్పుల స్వామి, అప్పాజీ, ఫణి కుమార్, వేల్పులు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఖరీఫ్ పంటలకు నీరు విడుదల

**జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి**

**కాకినాడ జిల్లా ప్రతినిధి మే 30, (రిపబ్లిక్ న్యూస్)**



కాకినాడ జిల్లాలో ఖరీఫ్ 2025 పంటకు విత్తనాలు వేసుకొనేందుకు గోదావరి ఈస్టర్న్ డెల్టాకు కాకినాడ కెనాల్, సామర్లకోట కెనాల్ , బ్యాంక్ కెనాల్కు జూన్ 1వ తేదీ నుండి రోజుకు 500 క్యూసెక్కుల చొప్పున నీటిని విడుదల చేయనున్నట్లు కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈస్టర్న్ డెల్టాలో రైతులు త్వరితగతిన విత్తనాలు వేసుకునేందుకు జూన్ 1 తేదీ నుండి నీటిని విడుదల చేస్తామన్నారు. అదేవిధంగా పురుషోత్తం పట్నం లిఫ్ట్ ఇరిగేషన్ నుండి జూలై మొదటి వారంలోనూ, ఏలేరు రిజర్వాయర్ నుండి జూలై మొదటి వారంలోనూ , పంపా రిజర్వాయర్ నుండి ఆగస్టు మొదటి వారంలోనూ నీటిని విడుదల చేస్తామని చెప్పారు. నీటి విడుదల సమయాలను బట్టి రైతులు ఖరీఫ్ 2025పంటనుసాగుచేసుకునేందుకు ప్రణాళిక రూపొందించుకోవాలని కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సూచించారు.

## బక్రీద్ పండుగ నిర్వహణపై సీఐ పలు సూచనలు...

**ఎన్టీఆర్ జిల్లా నందిగామ,మే 30(రిపబ్లిక్ న్యూస్):**



బక్రీదు పండుగ రోజున ముస్లిం సోదరులు ఇతర మతాల ను గౌరవిస్తూ తమ పండుగను ఘనంగా నిర్వహించుకోవాలని సిఐ వైవిఎల్ నాయుడు కోరారు శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్ లో ముస్లిం పెద్దలతో సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో ముందుగా ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేస్తూ ఇతర మతాల గౌరవాన్ని కూడా కాపాడుతూ తమ పండుగను నిర్వహించుకోవాలని కోరారు హిందూ మతానికి దైవంగా భావించే గోవులను వధించ కుండా తమ పండుగ నిర్వహించుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో మత పెద్దలు ప్రభుత్వ ఖాజీ సయ్యద్ ఖలీల్ అహ్మద్ రజ్వీ , మసీదుల ముత్తవలి లు మహమ్మద్ ఖాజా మొహిద్దిన్, షేక్ ఇస్మాయిల్, మహమ్మద్ కమాలుద్దీన్, షేక్ రహీం , మత గురువు షాదిక్ రజా , ముస్లిం మత పెద్దలు ,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.ద

## చిన్నారి మృతి పై చెలించిపోయిన మంత్రాలయం టిడిపి ఇంచార్జ్ ఎన్.రాఘవేంద్ర రెడ్డి

**మంత్రాలయం మే31(రిపబ్లిక్ న్యూస్):-**



పెద్దకడబూరు మండల అధ్యక్షులు బసల దొడ్డి ఈరన్న గారి మనవరాలు వేద ఈరోజు ఇంటి వద్ద ఆడుకుంటూ కరెంటు తీగను పట్టుకోవడంతో షార్ట్ సర్క్యూట్ తో మృతి చెందింది. ఆ విషయం తెలుసుకున్న మంత్రాలయం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఎన్.రాఘవేంద్ర రెడ్డి ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ యువ నాయకులు ఎన్ రామకృష్ణ రెడ్డి మరియు వారి తనయులు ఎన్.రాజారెడ్డి శోకసంద్రంలో ఉన్న మండల నాయకుడు ఈరన్న కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది. వేద తల్లిదండ్రుల కూతురుశోకానికి అంతులేకుండా పోవడం వలన వారిని చూస్తూ వారికీ ధైర్యం చెప్పిన ఎన్. రామకృష్ణ రెడ్డి. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతులకు సకాలంలో అన్ని రకాల సబ్సిడీ విత్తనాలు అందించాలి

**:రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మల్లయ్య**

**మంత్రాలయం మే31(రిపబ్లిక్ న్యూస్:-**

ఈసారి నైరుతి రూతు పవనాలు ముందుగానే వచ్చి వర్షం పడింది.కౌతాళం మండలంలో ఈ సంవత్సరం ముందస్తుగా వర్షాలు రావడం వల్ల రైతులు సేద్యం చేసుకుని విత్తనాలు వేయడానికి సిద్ధంగా ఉన్నారు. ప్రభుత్వం అన్ని రకాల సబ్సిడీ విత్తనాలు అందించాలని రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కే మల్లయ్య డిమాండ్ చేసినారు.ప్రభుత్వము ఇంతవరకు సబ్సిడీ విత్తనాలు సప్లై చేయకపోవడం వల్ల రైతులు రకరకాల కంపెనీల నుంచి విత్తనాలను కొన్నారు. ప్రస్తుతం తెలంగాణ నుంచి కల్తీ పత్తి విత్తనాలు వచ్చినాయని రైతులు చర్చించుకుంటున్నారు. వ్యవసాయ అధికారులు అప్రమత్తమై కల్తి విత్తనాలను అరికట్టి రైతులకు వెంటనే వేరుశనగ విత్తనాలు, పత్తి విత్తనాలు, కొర్రలు, సజ్జలు, జొన్నలు, ఎరువులు తదితర విత్తనాలను వెంటనే సప్లై చేయాలని రైతు సంఘం డిమాండ్ చేస్తున్నా %శీ%.గత రెండు మూడు సంవత్సరాల నుంచి నకిలీ పత్తి విత్తనాలను కొని రైతులు చాలా మోసపోతున్నారు ప్రభుత్వాధికారులు, వ్యవసాయ అధికారులు గాని రైతుల గురించి ఏమి పట్టించుకోవడంలేదని ఆయన అన్నారు. ప్రభుత్వం రైతులను దృష్టిలో ఉంచుకొని వెంటనే విత్తనాలు, ఎరువులు సబ్సిడీతో రైతులకు అందించాలని, లేనిపక్షమున రైతులను సమీకరించి ఆందోళన కార్యక్రమాలు చేయగలమని ఆయన హెచ్చరించినాడు.

## కాణిపాక గణనాథుని దర్శించిన మాజీ ఎమ్మెల్సీ శ్రీనివాసులు

**కుప్పం మే,30 (రిపబ్లిక్)న్యూస్**



వీరాంజనేయ స్వామి కుంభాభిషేకం సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ ఓని వారి శ్రీనివాసులు కాణిపాక గణనాథుని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా గణనాథుని దీవెనలతో పాటు అభయాంజనేయ స్వామి ఆశీస్సులు పొందటం ఎంతో సంతోషకరమని అన్నారు.భక్తులతో కలిసి ప్రత్యేక పూజలు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మీ పథకం అద్భుతం - అమలులో నిర్లక్ష్యం

**-ఇచ్చిన మాట ప్రకారం తులం బంగారం ఇవ్వాలి**

**-ఎమ్మెల్యే అనిల్ జాధవ్**





**ఆదిలాబాద్ జిల్లా బ్యూరో మే 30 (రిపబ్లిక్ న్యూస్)** ఇచ్చోడ మండల కేంద్రంలో గల తహశీల్దార్ కార్యాలయంలో అర్హులైన వారికీ చెక్కుల పంపిణీ చేయటం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బోథ్ నియోజక వర్గ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ హాజరయ్యారు మండలంలోని పలు గ్రామాలకు చెందిన 69 మంది అర్హులైన లబ్ధిదారులకు గత ప్రభుత్వం ప్రారంభించిన లాగే రూ. 1,00,016/- చొప్పున కళ్యాణ లక్ష్మీ చెక్కులను అందజేశారు. ఏర్పాటు చేసిన వేదికలో ఎమ్మెల్యే అనిల్ జాధవ్ మాట్లాడుతూ కళ్యాణ లక్ష్మీ పథకం గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం ప్రతిష్టత్మాకంగా చేపట్టారు లబ్దిదారులకు ఆపన్న అస్తంగా ఉండేది చెక్కుల పంపిణీ కార్యక్రమనికి రావాలని కోరితే కాంగ్రెస్ ప్రభుత్వం ఈసారైనా తులం బంగారం వచ్చిందేమో అని అనుకున్నాం కానీ ఈసారి కూడా నిరాశే మిగిలింది అని అన్నారు. కళ్యాణ లక్ష్మీ పథకం బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రారంభం అద్భుతం గా ఉండేదాని ఇచ్చిన మాట ప్రకారం తులం బంగారం ప్రభుత్వం అమలు చేయాల అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వెల్గటూర్ లో ఐటి శాఖ మంత్రి జన్మదిన వేడుకలు





**జగిత్యాల జిల్లా ప్రతినిధి, మే 30( రిపబ్లిక్ న్యూస్)**

జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రంలోని అంబేడ్కర్ చౌరస్తా వద్ద మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తాటిపర్తి శైలేందర్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు 56వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసిన అనంతరం ప్రయాణికులకు పండ్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వెల్గటూర్ మార్కెట్ కమిటీ ఛైర్ పర్సన్ గుండాటి గోపిక-జితేందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఐటీ మంత్రిగా శ్రీధర్ బాబు ఎనలేని కృషి చేస్తూ, ఐటీ రంగాన్ని అభివృద్ధి పరుస్తున్నారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వెల్గటూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తాటిపర్తి శైలేందర్ రెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ గోల్ల తిరుపతి, నాయకులు గుండాటి సందీప్ రెడ్డి, బోరకుంట రాజయ్య, గెల్లు శ్రీనివాస్ యాదవ్, గండ్ర శ్రీకాంత్ రావు, ముచ్చర్ల కొమురయ్య యాదవ్, గాజుల విజయ్, కూస లక్ష్మణ్ యాదవ్, రంగు తిరుపతి గౌడ్, అల్లె శ్రీనివాస్ యాదవ్, రామిల్ల లక్ష్మణ్, గంధం నర్సయ్య, దూడ రవి, అనుమాల శ్రీను, నడిమెట్ల పోచయ్య, మేరుగు నరేష్, బందెల ఉదయ్, మేరుగు మురళి, సింగతి వెంకటస్వామి, మన్నే జితేందర్, పూదరి రమేష్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇకపై కేంద్ర ప్రభుత్వ ఆధీనంలోనే

# ఉపాధి హామీ పథకం ..?

- కొత్తగా అమల్లోకి రానున్న "యుక్త ధార ' యాప్
- ఢిల్లీ నుండే ఉపాధి హామీ పనుల గుర్తింపు, బిల్లుల చెల్లింపు...?
- ఉపాధి హామీలో అవకతవకలకు కళ్లెం వేయనున్న కేంద్ర ప్రభుత్వం...!

**జగిత్యాల జిల్లా ప్రతినిధి, మే 30( రిపబ్లిక్ న్యూస్)**

గ్రామీణ ప్రాంత ప్రజలు ఉపాధి లేక, వలసలను నిర్మూలించాలనే సదుద్దేశంతో కేంద్ర ప్రభుత్వం 2005లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం చట్టాన్ని తీసుకువచ్చింది. ఇంతకాలం రాష్ట్ర ప్రభుత్వాల ఆజమాయిషీలో కొనసాగుతున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఇకపై కేంద్రం ఆధీనంలోకి వెళ్లనుంది. పనుల కల్పన, అంచనాల ప్రక్రియ, బిల్లుల చెల్లింపు మొత్తం కేంద్రం పర్యవేక్షణలో ఉండనుంది. ఉపాధి హామీ పథకాన్ని కేంద్రం తన ఆధీనంలోకి



తీసుకునేందుకు కొత్త మొబైల్ యాప్ " యుక్త ధార "అమల్లోకి తేనున్నట్లు సమాచారం. ఇకనుండి రాష్ట్ర ప్రభుత్వాల పాత్ర నామమత్రంగానే ఉండనుంది. ఈ యాప్ ద్వారా ఢిల్లీ నుండే ఏ రాష్ట్రంలో ఏ ఏ పనులు జరుగుతున్నాయి, ఏ ప్రాంతంలో ఏ పని ఎప్పుడు చేపట్టాలి, అంచనాలు ఏ విధంగా తయారు చేయాలి, బిల్లుల ను ఎప్పుడు, ఎంత మేరకు చెల్లించాలి అనే అంశాలన్నింటినీ ఈ యాప్ ద్వారా ఢిల్లీ నుండే కేంద్ర ప్రభుత్వ అధికారులు నిర్ణయిస్తారు. ఆర్థిక సంవత్సరం మొత్తానికి అవసరమైన లేబర్ బడ్జెట్, కూలీలు చేయాల్సిన పనులు, ఢిల్లీలో ఆమోదం అంతా యుక్త ధార యాప్ ద్వారా కేంద్రమే పర్యవేక్షిస్తుంది. ఈ యాప్ తొలి దశలో జిల్లాలోని ఒక మండలంలో ఒక గ్రామాన్ని పైలట్ ప్రాజెక్టుగా ఎంచుకొని, ఈ యాప్ ద్వారా పనులు నిర్వహిస్తారు. రెండో దశలో అన్ని గ్రామాల్లో ఈ యాప్ వినియోగించనున్నారు. కేంద్రం యుక్త ధార యాప్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వాల హక్కులకు భంగం కలిగించినట్లేనని ఆరోపణలు వినబడుతున్నాయి. ప్రస్తుతం ఉపాధి హామీ పథకంలో గ్రామాల్లోని రోడ్లు, మురికి కాలువలు, ఇతర భవన నిర్మాణ పనులు చేపడుతున్నారు. యుక్త దార యాప్ అమల్లోకి వస్తే ఇలాంటి పనులు చేపట్టే అవకాశం ఉంటుందా...? ఉపాధి హామీ పథకం సిబ్బంది ఎవరి పర్యవేక్షణలో విధులు నిర్వర్తించాల్సి ఉంటుందని అనుమానాలు తలెత్తుతున్నాయి. ఉపాధి హామీ పథకంలో అవినీతిని నిర్మూలించడానికి ఈ యాప్ అమల్లోకి తీసుకొస్తున్నామని కేంద్ర ప్రభుత్వం పేర్కొంది. అవినీతి జరిగితే కఠిన నిబంధనలు తీసుకురావాలి తప్ప, కేంద్ర ఆధీనంలోకి తీసుకోవడం ఏమిటనే వాదనలు కూడా వినిపిస్తున్నాయి. ఈ యాప్ వల్ల పనుల కల్పన తగ్గే అవకాశం ఉందని, ఉపాధి హామీ పథకంపై రాష్ట్రాల హక్కును కోల్పోతాయని, ఇది పూర్తిగా ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే చర్య నేనని రాష్ట్ర ప్రభుత్వాల నుండి విమర్శలు వెలువెత్తుతున్నాయి.

# బీసీ ఎస్సీ ఎస్టీల భూముల ఆక్రమణలు ఆపాలి

**డీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి అన్నెల లక్ష్మణ్**



**ఆదిలాబాద్ జిల్లా బ్యూరో మే 30 (రిపబ్లిక్ న్యూస్)** దశాబ్దాలుగా సాగుచేసుకుంటూ అదే దానిపైనే జీవనం సాగిస్తున్న బీసీ ఎస్సీ ఎస్టీ ల భూముల ఆక్రమణ ఆపాలని ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి అన్నెల లక్ష్మణ్ అన్నారు. శుక్రవారం ఇచ్చోడ మండల కేంద్రంలో అటవీ క్షేత్రాధికారి పుండలిక్ కు రైతులతో కలిసి మెమొరాండం అందజేశారు. ఈ సందర్భంగా వందల,వేల ఎకరాలున్న అగ్రకులాలను వదిలి జీవనోపాధి కోసం భూములు సాగు చేస్తున్న బీసీ ఎస్సీ రైతులపై ప్రభుత్వాలు ఇలా ఆక్రమణలు చేయడం,దాడులు చేయడం అప్రజాస్వామికమని అసహనం వ్యక్తం చేశారు. పాలకవర్గాలు ఇలాంటి చర్యలకు పాల్పడితే ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని అన్నారు. కేసీఆర్ ప్రభుత్వంలో ఈ భూములను సర్వే చేయించి పంచుతామని ఈ ప్రభుత్వం మళ్లీ చెట్లు నాటడం ఏంటని ప్రశ్నించారు. బజార్హత్నూరు మండలం గంగాపూర్, దిగ్నూర్, రాజులగూడ గ్రామాల్లోనీ రైతులకు న్యాయం చేసే వరకు ధర్మసమ్మజ్ పార్టీ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు రామగిరి రవీందర్, మోతే రాజేష్, పాల్వే మారుతి తదితర రైతులు పాల్గొన్నారు.

# నిజమైన అర్హులకు ప్రభుత్వ పథకాలు అందేవిధంగా చూడాలి

**రాష్ట్ర మంత్రి సీతక్క**



**హైదరాబాద్ మే 30 (రిపబ్లిక్ న్యూస్)**

హైదరాబాద్ లోని మహాత్మా జ్యోతిబాపూలే ప్రజాభవన్ లో రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రి డా. సీతక్క ను మరియు అల్ ఇండియా ఆదివాసీ కాంగ్రెస్ అధ్యక్షులు విక్రాంత్ భూరియ ను బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ మర్యాద పూర్వకంగా కలిశారు వారికీ పుష్ప గుచ్చాము ఇచ్చి శాలువాతో సన్మానించారు ఈ సందర్భంగా ఆదిలాబాద్ జిల్లాలోని తాజా రాజకీయ పరిస్థితుల పై చర్చించి, ప్రభుత్వ పథకాలు ఇందిరమ్మ ఇళ్లు, రాజీవ్ యువవికాసం ఎంపిక పారదర్శకంగా చేయాలని ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని పథకాలు నిజమైన అర్హులకు అందించే విధంగా చూడాలని మంత్రి సీతక్క సూచించారని ఆడే గజేందర్ తెలిపారు.

# పారదర్శకంగా భూ సమస్యల పరిష్కారానికి చర్యలు....

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**జూన్ 3 నుంచి మండలాల్లో రెవెన్యూ సదస్సుల నిర్వహణ**

**రెవెన్యూ సదస్సుల నిర్వహణ పై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ధర్మారం, మే 30 (రిపబ్లిక్ న్యూస్)**

భూ భారతి చట్టం కింద ప్రజల నుంచి వచ్చే భూ సమస్యల దరఖాస్తులను పారదర్శకంగా పరిష్కరించాలని ఎట్టి పరిస్థితుల్లో అవినీతికి ఆస్కారం ఉండవద్దని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు శుక్రవారం జిల్లా కలెక్టర్



కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో రెవెన్యూ సదస్సుల నిర్వహణ పై అదనపు కలెక్టర్ డి. వేణు తో కలిసి పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ఎలిగేడు మండలం పైలట్ ప్రాజెక్టు క్రింద ఎంపిక చేసుకొని గ్రామాలలో భూ సమస్యలపై దరఖాస్తులను స్వీకరించామని, భూ భారతి చట్టం ప్రకారం వాటి పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఎలిగేడు మండలంలో అధికంగా సేత్వార్లో సమస్య ఉందని, వీటిన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని అన్నారు. సాదా బైనమా కేసులు గతంలో 2020 లో దరఖాస్తు చేసుకున్న వారికి మాత్రమే వర్తిస్తాయని అన్నారు. గతంలో దరఖాస్తు చేసుకోకుండా కొత్తగా సాదా బైనమా దరఖాస్తులు వస్తే తీసుకోవద్దని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో రెవెన్యూడివిజన్ అధికారులు బి.గంగయ్య , సురేష్, సర్వే ల్యాండ్ రికార్డ్ సహాయ సంచాలకులు శ్రీనివాసులు, తహసిల్దార్లు, డిప్యూటీ తహసీల్దార్ లు ,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు




**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ధర్మారం, మే 30 (రిపబ్లిక్ న్యూస్)**

పెద్దపల్లి జిల్లా ధర్మారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఐటీ పరిశ్రమల మరియు శాసనసభ వ్యవహారాల శాఖమాత్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు జన్మదినం సందర్భంగా ధర్మపురి శాసన సభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశానుసారంగా ధర్మరం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాగిరెడ్డి తిరుపతి రెడ్డి గారి ఆధ్వర్యంలో, మండల కాంగ్రెస్ కమిటీ నాయకులు మరియు కాంగ్రెస్ కార్యకర్తలు ఘనంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాగిరెడ్డి తిరుపతిరెడ్డి మాట్లాడుతూ ధర్మపురి నియోజకవర్గం అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున %మీారా% అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారికి పూర్తి స్థాయిలో మద్దతు తెలుపుతూ నిత్యం ప్రజల శ్రేయస్సు కోసం %డ% రాష్ట్రంలో పెట్టుబడుల గురించి రాష్ట్ర రాజకీయాల్లో ఒక కొత్త ఒరవడిని సృష్టిస్తున్న ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన సందర్భంగా నాయకుల సమక్షంలో ఇట్టి మహత్తర కార్యక్రమం జరుపుకోవడం సంతోషంగా ఉందని అయన అన్నారు ఈ కార్యక్రమంలో ధర్మారం మార్కెట్ కమిటీ చైర్మన్ రూప్లా నాయక్ దేవి జనార్దన్ అరిగే లింగయ్య పాలకుర్తి రాజేశం రవీందర్ రెడ్డి నరసింహులు బొల్లి స్వామి జనగామ తిరుపతి ఈదుల శ్రీనివాస్ కాంపెల్లి రాజేశం గంధం మహిపాల్ సోగాల తిరుపతి కాంపెల్లి పోషయ్య అంజన్న వేణు మాధవ్ పుట్ట మహేందర్ కంసాని ఎల్లయ్య ఎం డి ఆశ్యు దేవి అఖిల్ సాయి ఒరేం చిరంజీవి వినీత్ బి టి , ఎస్సి, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఎన్.ఎస్.యు.ఐ, యువజన కాంగ్రెస్, సోషల్ మీడియా నాయకులు పాల్గొన్నారు

# రాష్ట్ర అభివృద్ధిలో ముఖ్య భూమిక పోషిస్తున్నా మంత్రి శ్రీధర్ బాబు

**తెలంగాణ ఏర్పాటులో కీలక పాత్ర**

**జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్**





**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ధర్మారం,మే 30 (రిపబ్లిక్ న్యూస్)**

పెద్దపల్లి జిల్లా మంథని లో రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు జన్మదినం సందర్భంగా మంథని నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో నిర్వహించిన జన్మదిన వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రివర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు గారీ జన్మదినం సందర్భంగా మంథని పట్టణంలో నిర్వహించిన జన్మదిన వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొనందుకు చాలా సంతోషంగా ఉందని,శ్రీధర్ బాబు గారు పేద బడుగు బలహీన వర్గాల ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తున్నారని, తెలంగాణ బిల్లును అసెంబ్లీలో మొట్టమొదటిసారి ప్రవేశపెట్టి, తెలంగాణ రాష్ట్రం కోసం నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్ష మేరకు తన మంత్రి పదవిని కూడా త్యాగం చేసినటువంటి మహెూన్నతమైన నాయకుడు శ్రీధర్ బాబు గారని,తెలంగాణ రాష్ట్రానికి ఐటీ శాఖ మంత్రిగా విదేశాల నుండి అనేకమైన పెట్టుబడులు తీసుకొస్తూ దేశానికే తెలంగాణ రాష్ట్రాన్ని రోల్ మోడల్ గా నిలిచే విధంగా పనిచేస్తున్నారని,రాముడికి లక్ష్మణుడు తోడుగా ఉన్న విధంగా రాష్ట్ర అభివృద్ధిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి తోడుగా ఉంటూ రాష్ట్రాన్ని అభివృధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నారని ఆయన అన్నారు ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలతో నిండు నూరేళ్లు కలకాలం జీవించాలని కోరుకుంటున్నట్టు ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో మంథని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# డ్రోన్ కెమెరాల నిఘా తో పేకాట రాయుళ్ల గుండెల్లో దడ పుట్టిస్తున్న కృష్ణా జిల్లా పోలీసులు..



కృష్ణా జిల్లా ప్రతినిధి, మే 30 (రిపబ్లిక్ న్యూస్)

కృష్ణా జిల్లా ఎస్పీ శ్రీ ఆర్.గంగాధరరావు, ఐపిఎస్., గారి ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా గ్రామాలైన, పట్టణాలైనా, మారుమూల ప్రదేశాలైన, నిర్మానుష్య ప్రాంతాలైన డ్రోన్ కెమెరాలతో పసికడతామని, ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్ట ప్రకారం చర్యలు తప్పవని హెచ్చరిస్తున్నారు కృష్ణా జిల్లా పోలీసులు.

?అందులో భాగంగా ఈరోజు గుడివాడ టు టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మందపాడు గ్రామ శివారులో పేకాట ఆడుతున్నట్లుగా డ్రోన్ కెమెరాతో గుర్తించి వారిపై మెరుపు దాడి చేసి ముగ్గురిని అదుపులోనికి తీసుకొని వారి వద్దనుండి 1,250/- స్వాధీనం చేసుకుని గుడివాడ టు టౌన్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేయడం జరిగింది.

# జూలై 15 16 తేదీలలో సామర్లకోటలో కాకినాడ ద్వితీయ జిల్లా మహాసభలు

## పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చేవరకు పోరాటం ఆపే ప్రసక్తి లేదు -సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాటిపాక మధు





**కాకినాడ జిల్లా ప్రతినిధి మే 30, (రిపబ్లిక్ న్యూస్)**
భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కాకినాడ ద్వితీయ జిల్లా మహాసభలు జూలై 15 16 తేదీలలో సామర్లకోటలో నిర్వహిస్తున్నట్లు సిపిఐ జిల్లా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాటిపాక మధు వెల్లడించారు శుక్రవారం ఉదయం స్థానిక విశ్వబ్రాహ్మణ కమ్యూనిటీ హాల్లో జిల్లా మహాసభలు విజయవంతానికి జిల్లా విస్తృత సమావేశం పి సత్యనారాయణ అధ్యక్షతన జరిగింది ముందుగా ఇటీవల మరణించిన మృతవీరులకు రెండు నిమిషాల పాటు సంతాపం తెలియజేయడం జరిగింది అనంతరం ఈ సమావేశాన్ని ఉద్దేశించి తాటిపాక మధు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా మహాసభల కాలం ప్రారంభమైందని ఇప్పటికే ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో శాఖ మహాసభలు జరుగుతున్నాయని జూన్ మాసంలో కాకినాడ జిల్లాలో పట్టణ ,మండల మహాసభలు పూర్తిచేసుకుని జూలై 15 16 కు జిల్లా మహాసభలకు పార్టీ శ్రేణులు సమాయత్తం కావాలని ఆయన పిలుపునిచ్చారు కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చిన విధంగా అర్బన్లో రెండు సెంట్లు రూరల్ లో మూడు సెంట్లు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ఇప్పటికే సిపిఐ ఆరు నెలలుగా పలు దశల్లో ఉద్యమాలు నిర్వహించిందని ఆయా పేదవారి దరఖాస్తులు తాసిల్దార్లకు జిల్లా కలెక్టర్కు అందజేశామని అయినా పేదవాడికి ఇల్లు ఇవ్వడంలో చంద్రబాబు ప్రభుత్వం ఎందుకు తాత్సారం చేస్తున్నారని ఆయన విమర్శించారు సూపర్ 6 హామీలు కూడా ఇప్పటికీ అమలు చేయలేదని ఆయన తెలిపారు కాకినాడ జిల్లాలో ఇసుక మట్టి అవినీతి వ్యాపారం జోరుగా సాగుతుందని దీనిపై పలు ఫిర్యాదులు చేసిన స్పందించే నేతలు కరువయ్యారని ఆయన విమర్శించారు అధికారంలోకి రాగానే మున్సిపల్ భవన నిర్మాణ కార్మికులకు న్యాయం చేస్తామని చెప్పిన నాయకులు ఇప్పటికీ వారి హామీలు నెరవేర్చలేదని మధు అన్నారు సిపిఐ జిల్లా కార్యదర్శి కే బోడకొండ మాట్లాడుతూ కాకినాడ జిల్లాలో అనేక ప్రజా సమస్యలు నెలకొని ఉన్నాయని ముఖ్యంగా యు కొత్తపల్లి మండలం కొమరగిరి లేఔట్ లో సిపిఐ దరఖాస్తు చేసిన పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ఆయన కోరారు ఇంకా ఈ సమావేశంలో సిపిఐ పిఠాపురం నియోజకవర్గ కార్యదర్శి కేశవరపు అప్పలరాజు మహిళా సమాఖ్య జిల్లా కన్వీనర్ ఏ భవాని పెద్దాపురం పట్టణ కార్యదర్శి రామకృష్ణ కార్మిక నాయకులు కిషోర్ ప్రజానాట్యమండలి జిల్లా కన్వీనర్ మండల రమణ అర్జున్ రావు శివాజీ పి రాజేశ్వరరావు ఎస్ శంకర్ రమణ తదితరులు ప్రసంగించారు

# కొండేపూడి శేఖర్ ఉద్యోగవిరమణ వేడుక

## భావోద్వేగ క్షణాలకు వేదికగా గోదావరి కళాక్షేత్రం...

**కాకినాడ జిల్లా ప్రతినిధి మే 30, (రిపబ్లిక్ న్యూస్)**
కాకినాడ ప్రభుత్వాసుపత్రిలో జూనియర్ అసిస్టెంట్గా నిబద్ధతతో సేవలందించిన కొండేపూడి శేఖర్ శనివారం ఉద్యోగవిరమణ చేయనున్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని శుక్రవారం స్థానికి రాజా ట్యాంక్ ఆవరణలో ఉన్న గోదావరి కళాక్షేత్రంలో జిజిహెచ్ మినిస్టీరియల్ డిపార్ట్మెంట్, శేఖర్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో అపూర్వమైన వేడుక నిర్వహించారు. జిజిహెచ్ ఎంప్లాయిస్ జె ఎ సి చైర్మన్ పాలపర్తి మూర్తి బాబు అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమం సత్కారాల హరివిల్లుగా మారింది.



### అతిధుల సందేశం - సేవకు సెల్యూట్...

ఈ వేడుకకు ముఖ్య అతిథిగా హాజరైన జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్. లావణ్య కుమారి శేఖర్ సేవలను ప్రస్తావిస్తూ, ఉద్యోగ జీవితంలో ఆయన చూపిన అంకితభావం ఆదర్శప్రాయమని కొనియాడారు. సేవనివృత్తి రోజే ప్రభుత్వ రిటైర్మెంట్ బెనిఫిట్స్ పత్రాలను అందచేస్తూ, "ఇటువంటి అరుదైన అవకాశాలు కేవలం కాకినాడ ప్రభుత్వాసుపత్రిలోనే సాధ్యమవుతాయన్నది గర్వకారణం" అని అభిప్రాయపడ్డారు. శేఖర్ సుఖసంతోషాలతో శేషజీవితం గడపాలన్న అభిలాషను వ్యక్తం చేశారు.మరో విశిష్ట అతిథి, జిజిహెచ్ అడ్మినిస్ట్రేటర్, డిప్యూటీ కలెక్టర్ ఎన్. శ్రీధర్ మాట్లాడుతూ, "శేఖర్ ఒకవైపు ఉద్యోగ బాధ్యతలను నిబద్ధతతో నిర్వహించడమే కాకుండా, కుటుంబాన్ని సమర్థవంతంగా ముందుకు నడిపారని. ఎదురైన ప్రతిబంధకాలను ధైర్యంగా అధిగమించిన ఆయన జీవనయానం అందరికీ మార్గదర్శకంగా నిలుస్తుందని పేర్కొన్నారు.

ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో ఎపి ఎన్ జిజి వో అధ్యక్షులు జి. రామ్మోహన్ మాట్లాడుతూ ఉద్యోగ జీవితాన్ని ఓ దీక్షగా భావించి, మూడు దశాబ్దాలకు పైగా ఆదర్శంగా, వివాదాలకు దూరంగా, ప్రజాసేవను పరమావధిగా నిలిపిన జిజి హెచ్ జూనియర్ అసిస్టెంట్ కొండేపూడి శేఖర్ నేడు పదవి విరమణ చేయడం. ఇది ఒక సాధారణ సంఘటనలా కనిపించవచ్చు కానీ ఆయన సేవలు చూసినవారికైతే, ఇది హృదయాన్ని తాకే మధురమైన బాధగా మిగిలిపోతుంది.

శేఖర్ సేవలను సాహెూద్యోగులు గొప్పగా కొనియాడారు. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శి పేపకాయల వెంకటకృష్ణ మాట్లాడుతూ 36 ఏళ్ల పయనంలో నిండు చరిత్ర సృష్టించిన కొండే పూడి శేఖర్ నేటి తరం ఉద్యోగులకు ఆదర్శంగా నిలిచారన్నారు. వివాదాలకు దూరంగా, సామర్థ్యాన్ని అంకితభావంతో మేళవించి పని చేసిన ఆయన సేవలు చిరస్మరణీయంగా నిలుస్తాయని తెలిపారు. పదవి విరమణ ఒక పరిపూర్ణ జీవన ప్రస్థానానికి ఆఖరి అధ్యాయంగా అనిపించినా, ఆ క్రమశిక్షణ, నిబద్ధత, సేవా దృక్పథం మాత్రం కొనసాగుతూనే ఉంటుందని. శేఖర్ వెళ్తున్నారనే బాధ ఉంది... కానీ అంతే స్థాయిలో ఆయన చేసిన సేవల్ని గౌరవిస్తూ సంతోషించాల్సిన సమయమూ ఇదేనని శేఖర్ శేష జీవితంలో శాంతి, ఆనందం, ఆరోగ్యంతో నిండిన రోజులు కలిసి రావాలని ప్రతి ఒక్కరూ ఆకాంక్షిస్తున్నారని వెంకట కృష్ణ అభిలా షించ్చారు.

### సంగీతంతో భావోద్వేగం....

వేదికపై ఘన సన్మానం అనంతరం, శేఖర్ తనయుడు, ప్రముఖ గాయకుడు కొండేపూడి యశస్వీ తన బృందంతో ఆర్కెస్ట్రా ప్రదర్శన అందించి ప్రేక్షకులను అలరించాడు. ఈ సంగీత కార్యక్రమం వేదికను ఓ సాంస్కృతిక విందుగా మార్చింది.

### ఉద్యోగుల సంఘీభావం....,

స్టేట్ వైస్ ప్రెసిడెంట్ పసుపులేటి శ్రీనివాస్, ట్రెజరర్ పద్మజ మీనాక్షి, మాజీ నాయకులు బూరుగ ఆశీర్వాదం తదితరులు పాల్గొని శేఖర్కు అభినందనలు తెలిపారు. జిజిహెచ్ విభాగాల నుండి అనేక మంది ఉద్యోగులు హాజరై సంఘీభావం తెలిపారు.
భావోద్వేగ క్షణాలు, తోటి ఉద్యోగుల ప్రేమాభిమానాలు, కుటుంబ సభ్యుల అనురాగం కలగలిసిన ఈ వేడుక శేఖర్ సేవల్ని పదిలంగా గుర్తు చేస్తూ, ఆయన శేషజీవితానికి మేల్కొలుపు పలికింది.
"ఉద్యోగం ముగిసినప్పటికీ సేవాకల్పన నిలిచి ఉంటుందని, శేఖర్ జీవితం అందుకు అద్దంపట్టే ఉదాహరణ" అనే సహెూద్యోగుల మాటలతో ఈ వేడుక ముగిసింది.

# పాములపాడులో జరిగిన గ్రీవెన్సెస్ లో ప్రజల సమస్యల వినతులను స్వీకరించి,

## సంబంధిత అధికారులకు వెంటనే పరిష్కారం చేయాలని ఆదేశించిన ఎమ్మెల్యే గిత్త.జయ సూర్య

**పాములపాడు మే 30 రిపబ్లిక్ న్యూస్:-**మండల కేంద్రమైన పాములపాడులోని, ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన గ్రీవెన్సెస్ (ప్రజా సమస్యల పరిష్కార వేదిక ) కార్యక్రమంలో నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త.జయసూర్య పాల్గొని, ప్రజల సమస్యల వినతులను స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గిత్త.జయసూర్య కు వేంపెంట గ్రామ సర్పంచ్ వై.మాణిక్యమ్మ, టిడిపి నాయకులు లక్ష్మీకాంతారెడ్డి, కంభం.మోహన్ గౌడ్, వై.దానమయ్య మా గ్రామానికి రెగ్యులర్ పంచాయతీ కార్యదర్శి లేక చాలా ఇబ్బంది పడుతున్నామని కనుక తాటిపాడు గ్రామంలో పనిచేస్తున్న మా పాత పంచాయతీ కార్యదర్శి తిప్పన్నను మా గ్రామానికి వేయాలని కోరుతూ, మరియు గ్రామ సచివాలయానికి స్తంభాలు వేసి, విద్యుత్ సౌకర్యం కల్పించాలని వినతి పత్రం సమర్పించడం జరిగింది. మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు కలబండి.అంకన్న పాములపాడు గ్రామంలోని, ఎస్సీ కాలనీలో కొత్త విద్యుత్ స్తంభాలు వేసి, కనెక్షన్లు ఇవ్వాలని కోరుచూ, మరియు ఇతర సమస్యలపై ప్రజలు వినతి పత్రాలు సమర్పించడం జరిగింది.ఎమ్మెల్యే గిత్త.జయసూర్య
ప్రతి సమస్యను శ్రద్ధగా విని, తగిన శాఖల అధికారులతో సంప్రదించి అవసరమైన చర్యలు తీసుకుంటానని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గిత్త.జయసూర్య మాట్లాడుతూ నియోజవర్గంలోని అన్ని అంగన్వాడీ సెంటర్లలో ఐదు సంవత్సరాలు పూర్తిఅయి ఆరు సంవత్సరాలు పడిన పిల్లలందరిని తప్పనిసరిగా ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించే బాధ్యత అంగన్వాడి వర్కర్లది, మండల విద్యాధికారులది,



పాఠశాలల హెచ్ఎం, ఉపాధ్యాయులదని అన్నారు. మరియు మన ప్రభుత్వ పాఠశాలలకు తమ పిల్లలను పంపించి మనబడిని కాపాడుకోవాల్సిన బాధ్యత గ్రామ ప్రజలదని అన్నారు. ఈ గ్రీవెన్స్ కు హాజరుకాని రెండు వైద్య ఆరోగ్యశాఖల డాక్టర్లు, సోషల్ వెల్ఫేర్ హాస్టల్స్ వార్డెన్, కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం ఎస్ ఓ, ఏపీ మోడల్ స్కూల్ హాస్టల్ వార్డెన్, మత్స్యశాఖ, తదితర శాఖల అధికారులు ఎవరెవరు హాజరు కాలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా సంక్షేమమే తన పాలనలో ప్రధాన లక్ష్యమని , అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. ప్రజలు తమ సమస్య లను నేరుగా చెప్పేందుకు ఈ తరహా వేదికలు ఎంతో ఉపయోగం పడుతాయని, ప్రజలు ఎప్పుడైనా తెలియజేయాలన్నారు.. ప్రజల విశ్వాసం తనకు బలమని, వారి అవసరలే తన ప్రాధాన్యతలని అన్నారు.
ప్రజల సమస్యల పరిష్కారానికి సంబందిత అధికారులతో నందికొట్కూరు నియోజకవర్గ ఎమ్మెల్యే గిత్త.జయసూర్య చర్చించి, త్వరగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించడం జరిగింది.
ఈ కార్యక్రమంలో ఎంపీపీ- సరోజినీ వర్జినయా, పాములపాడు మండల తహసిల్దార్- జి.సుభద్రమ్మ, ఇంచార్జ ఎంపీడీవో- గాయిత్రి, ఈఓఆర్డి- ఎస్.వెంకటరంగ నాయక్, అగ్రికల్చర్ ఏవో- ఫనీశ్వర్ రెడ్డి, ఎంఈఓ-బాలాజీ నాయక్, వెలుగు ఏపిఎం-ఎ.ఉమా మహేశ్వరి, ఎంజిఎన్ఆర్ఇజిఎస్ ఏపీవో- అలివేలు మంగమ్మ, సెరికల్చర్ అధికారి ప్రసాద్, జెఈ-రాఘవేంద్ర ప్రసాద్, టిఏ- ఫయాజ్, పాములపాడు గ్రామ సర్పంచ్ మేకల. భాగ్యమ్మ, తుమ్మలూరు గ్రామ సర్పంచ్ ప్రసాదరావు,పంచాయతీ కార్యాలసులు పి.నాగ శేషులు, కృష్ణప్రియ, వీఆర్వోలు శివన్న, కలిముల్లా, రాముడు, పోలీస్ హెడ్ కానిస్టేబుల్ ఎం.వి.రమణ, కానిస్టేబుల్ పవన్, తదితర ప్రభుత్వ అధికారులు, పాములపాడు మండల మండల నాయకులు హరినాథ రెడ్డి, రుద్రవరం కరీం బాషా, ఇస్కాల నాగలక్ష్మి రెడ్డి, వేంపెంట కంభం.మోహన్ గౌడ్, తుమ్మలూరు వెంకటేశ్వర రెడ్డి, జూటూరు నాయిని.ఉపేంద్ర, పూసల కృష్ణ, పాములపాడు మేకల.రాజశేఖర్, పాములపాడు సి.గోవిందు, తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి పిఏ.మద్దిలేటి, సోషల్ మీడియా ప్రతినిధి ప్రవీణ్, ప్రజా ప్రతినిధులు, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# రాష్ట్ర యువజన విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ గా బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి



**నందికొట్కూరు, మే 30, (రిపబ్లిక్ న్యూస్) :**
వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ గా మాజీ రాష్ట్ర ప్రాధికార సంస్థ చైర్మన్, వైకాపా నందికొట్కూరు సమన్వయకర్త బైరెడ్డి సిద్ధార్థ రెడ్డిని మాజీ ముఖ్యమంత్రి, వైకాపా పార్టీ అధినేత వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి నియమిస్తూ శుక్రవారం పార్టీ కేంద్ర కార్యాలయం నుండి ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా నందికొట్కూరు నియోజకవర్గంలో ఉన్న వైకాపా నాయకులు, కార్యకర్తలు ,బైరెడ్డి సిద్దార్థ్ రెడ్డి అభిమానులు బాణాసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు. బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి గత వైకాపా ప్రభుత్వం లో రాష్ట్ర శాప్ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించి రాష్ట్ర వ్యాప్తంగా మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. ఆయనపై నమ్మకంతో వైకాపా అధినేత వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి మరోసారి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమించారు.

# మందుబాబులకు షాకిస్తున్న డ్రోన్



**బండి ఆత్మకూరు, మే 30, (రిపబ్లిక్ న్యూస్):**
బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే మందుబాబులకు పోలీసులు డ్రోన్ సాయంతో షాకిస్తున్నారు. జిల్లా పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఎస్సై జగన్మోహన్ బండి ఆత్మకూరు పరిధిలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తున్న మందు బాబులను డ్రోన్ సాయంతో గుర్తించి వారిపై కేసులు నమోదు చేస్తున్నారు. ఈ క్రమంలో శుక్రవారం మధ్యాహ్నం గాల్లోకి డ్రోన్ ఎగరవేసి బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తున్న నలుగురు మందుబాబులను గుర్తించి వారి పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. అలాగే బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం, పేకాట స్థావరాల పై నిరంతరం నిగా ఉంచినట్లు ఎస్సై వివరించారు.

# ఆలయ భూముల వేలం.. తగ్గిన ఆదాయం



వేలం పాటల నిర్వహిస్తున్న ఆలయ అధికారుల దృశ్యం

**బండి ఆత్మకూరు, మే 30, (రిపబ్లిక్ న్యూస్): -** మండల కేంద్రం బండి ఆత్మకూరులోని లక్ష్మీ జనార్ధన స్వామి దేవాలయానికి సంబంధించిన భూములకు ఆలయ అధికారులు శుక్రవారం బహిరంగ కౌలు వేలం నిర్వహించారు.ఆలయ కార్యనిర్వహణ అధికారి నాగ ప్రసాద్ పర్యవేక్షణ అధికారి గోపి నంద్యాల దేవస్థానం ఆధ్వర్యంలో బహిరంగ కౌలు వేలం నిర్వహించగా ఆదాయం గణనీయంగా పడిపోయింది. 17.30 ఎకరాలకు సంబంధించిన భూములను ఒక ఏడాది నిమిత్తం కౌలుకు వేలం వేయగా రూ 3.61 లక్షల రూపాయలకు వేలం దారులు కౌలుకు దక్కించుకున్నారు.గత సంవత్సరం రూ 4.78 లక్షల రూపాయలు రాగా ప్రస్తుత యేడాది రూ 1. 17 లక్షల ఆదాయం తగ్గిపోయింది. ఈ కార్యక్రమంలో సిబ్బంది నాగరాజు, పోలీస్ సిబ్బందితోపాటు అర్చకులు, గ్రామ పెద్దలు గ్రామ రైతులు వేలం పాటలో పాల్గొన్నారు.

# రిజిస్టర్ ఆఫీస్ లో డాక్యుమెంట్ మిస్



**బనగానపల్లె మే 30 రిపబ్లిక్ న్యూస్** బనగానపల్లి పట్టణంలోని సబ్ రిజిస్టర్ కార్యాలయంలో రిజిస్టర్ చేసిన డాక్యుమెంట్ తప్పిపోయిన ఘటన వెలుగులోకి వచ్చింది. ఈ విషయాన్ని సబ్ రిజిస్టర్ ను వివరణ అడగగా వాస్తవమే ఒకటో తేదీ వరకు డాక్యుమెంట్ను వెతికి చూస్తాము.లేనియెడల రిజిస్టర్ అయినదాన్ని క్యాన్సల్ చేసి మళ్లీ రిజిస్టర్ చేస్తామని వెల్లడించారు.ఇదిలా ఉండగా లిఒక ప్రభుత్వ కార్యాలయంలో ఒక డాక్యుమెంట్ మిస్ అవ్వడం పై ప్రజలు అధికారులు బాధ్యత రహితంగా ఉన్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు

# నూతన వదువరులను ఆశీర్వదించిన మంత్రి పయ్యావుల

**రిపబ్లిక్ న్యూస్, అనంతపురం కళ్యాణ్ దుర్గం మే 30 :**
కళ్యాణదుర్గం నియోజకవర్గం బెలుగుప్ప మండలం కోనాపురం గ్రామంలో ఆమిలినేని శశి భూషణ్ కుమార్తె వివాహ కార్యక్రమానికి ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ముఖ్య అతిథిగా హాజరై నూతన వధూవరులను ఆ శీ ర్వ ది ం చా ర ు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి...

## కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్







కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ మే 30) జిల్లా ఎస్పీ నూతనంగా శ్రీకారం చుట్టిన నేను సైబర్ స్మార్ట్ కార్యక్రమం పై వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలలో పోలీసు అధికారులు ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ శుక్రవారం తెలిపారు. సైబర్ నేరాల బారిన పడకూడదని లఘు చిత్రాలతో పట్టణాలు, గ్రామాలలోని ప్రధాన కూడలిలో ప్రజలకు పోలీసులు అవగాహన కల్పిస్తున్నారు. డిజిటల్ అరెస్టు, జాబ్ ఫ్రాడ్స్, కెవైసి ఫ్రాడ్స్, ఇన్వెస్ట్ మెంట్స్ ఫ్రాడ్స్ , బ్యాంకు ఖాతాల ఓటిపిలు తెలియని వ్యక్తులకు షేర్ చేయవద్దని , తెలియని లింకుల పై క్లిక్ చేయరాదని తెలియజేస్తున్నారు.ఎవరైనా సైబర్ నేరాల బారిన పడితే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1930 కాల్ చేసి సమాచారం అందించి ఫిర్యాదు చేయాలన్నారు. సైబర్ క్రైమ్ జరిగిన ఒక గంట లోపే సైబర్ క్రైం హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి ఫిర్యాదు చేస్తే తప్పక న్యాయం జరుగుతుందన్నారు. సైబర్ క్రైమ్ పోర్టల్ cybercrime.gov.in లో బాధితులు వివరాలు నమోదు చేయాలన్నారు.

స్థానిక పోలీస్ స్టేషన్ పోలీసు అధికారులను సంప్రదించి సైబర్ నేరం జరిగిన వివరాలను తెలియజేయాలన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న 38 పోలీసు స్టేషన్ పరిధులలో మొత్తం నేను సైబర్ స్మార్ట్ అవగాహన కార్యక్రమాలు 1680 నిర్వహించారు.

ఈ అవగాహన కార్యక్రమాలలో 1,28,068 మంది ప్రజలకు సైబర్ నేరాల బారిన పడకూడదని అవగాహన కల్పించారు.

# జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల గడువు

# మరో మూడు నెలల పొడిగింపు



**నంద్యాల ప్రతినిధి, మే 30, రిపబ్లిక్ న్యూస్ :-** రాష్ట్రంలో వర్కింగ్ జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల గడువును మరో 3 నెలల పాటు పొడిగిస్తూ రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు ఉత్తర్వులు జారీ చేశారని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ చైర్మన్ జి. రాజకుమారి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.గతంలో రెన్యువల్ చేసిన అక్రిడేషన్ కాల పరిమితి మే 31వ తేదీ నాటికి ముగుస్తున్న నేపథ్యంలో మీడియా అక్రిడిటేషన్ కార్డుల కాలపరిమితిని మరో మూడు నెలల పాటు పొడిగిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రస్తుతం మే 31 నాటికి అక్రిడిటేషన్ కార్డులు పనిచేస్తున్న పాత్రికేయులకు మాత్రమే మరో మూడు నెలలు జూన్ 1, 2025 నుండి ఆగష్టు 31, 2025 వరకు లేదా కొత్త కార్డులు జారీ ప్రక్రియ చేయడం గానీ ఏది ముందు జరిగితే అప్పటివరకు ఈ పొడిగింపు సౌకర్యం వర్తిస్తుందని కలెక్టర్ తెలిపారు.

# యోగాంధ్ర-2025 కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

## - రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్







**కర్నూలు, ప్రతినిధి మే 30: (రిపబ్లిక్ న్యూస్)** రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ఈ నెల 21 నుండి నెల రోజుల పాటు నిర్వహించే యోగాంధ్ర-2025 కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. రాష్ట్ర సచివాలయం నుండి యోగాంధ్ర - 2025, పీఎం సూర్య ఘర్, పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్, తదితర అంశాలపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

ఈ సందర్భంగా సిఎస్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆకాంక్షకు అనుగుణంగా ఆరోగ్య ఆనంద స్వర్ణాంధ్ర సాకారానికై ఈ నెల 21న ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన యోగాంధ్ర కార్యక్రమాన్ని మంచి స్ఫూర్తితో ముందుకు తీసుకు వెళ్లేందుకు అధికారులు, ఉద్యోగులు అంతా సమిష్టిగా ముందుకు అడుగులు వేయాలన్నారు.

విశాఖపట్నం వేదికగా జూన్ 21 న జరుగనున్న 11 వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల్లో ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోడీ పాల్గొంటున్న సందర్భంగా ప్రపంచానికి యోగ విశిష్టతను తెలియపర్చే లక్ష్యంగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గ్రామంలో పండుగ వాతావరణంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని ఆదేశించారు.రాష్ట్ర ప్రజలు అందరూ యోగా అనేది ఒక జీవిత విధానంగా అనుసరించేలా ఈ శిక్షణా కార్యక్రమాలు జరిగే విధంగా పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ల ను ఆదేశించారు.ఒక్కొక్క జిల్లాలో ఒక్కొక్క థీమ్ తో 26 జిల్లాల్లో 26 థీమ్లతో యోగాంధ్ర కార్యక్రమాలను నిర్వహించేలా కార్యాచరణ ప్రణాళికను రూపొందించి జిల్లా కలెక్టర్ అందరికి కమ్యూనికేట్ చేయడం జరిగిందని, ఆ కార్యాచరణ ప్రణాళికను పటిష్టంగా అమలుపరచాలని ఆదేశించారు. పీఎం సూర్య ఘర్ పథకం అమలు వేగవంతం చేయాలని సిఎస్ ఆదేశించారు.. వివిధ ప్రభుత్వ పథకాల అమలుపై ప్రజల నుండి సానుకూల స్పందన వచ్చేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ లను ఆదేశించారు..వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా, జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు..

# నందవరం చౌడేశ్వరి దేవి ఆలయంలో మంత్రి ప్రత్యేక పూజలు





**బనగానపల్లె, మే 30 రిపబ్లిక్ న్యూస్** బనగానపల్లె నియోజకవర్గంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం నందవరం చౌడేశ్వరిదేవి అమ్మవారి ఆలయ సమీపంలో మూడు కోట్ల వ్యయంతో తలపెట్టిన కళ్యాణమండపంకు నేడు భూమి పూజ చేసిన రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులుమౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డిఈ సందర్భంగా నందవరం చౌడేశ్వరి దేవి అమ్మవారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించిన మంత్రి ఈ కార్యక్రమంలో మంత్రితో పాటు దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ కామేశ్వరమ్మ, ఆలయ చైర్మన్ పివి కుమార్ రెడ్డి, కూటమి నేతలు, గ్రామ ప్రజల అనంతరం నందవరం గ్రామం గొల్లపేటలో 60 లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్లను ప్రారంభించిన మంత్రి బీసీ జనార్దన్ రెడ్డిఈ సందర్భంగా నందవరం గ్రామ ప్రజలతో మమేకమై సమస్యలను అడిగి తెలుసుకున్నారు

# విధుల్లో అలసత్వం

**సచివాలయాల ఉద్యోగుల పై చర్య ఏది? -ఎందుకు ఈ నిర్లక్ష్య ధోరణి... -మారని "కరివేముల" సచివాలయ సిబ్బంది ప్రవర్తన...**




**దేవనకొండ మే 30 (రిపబ్లిక్ న్యూస్) :** కొంతమంది సచివాలయం ఉద్యోగులు ప్రజల కోసం పని చేయాలన్న విషయం మరచిపోయి కార్యాలయాల్లో కాలయాపన చేస్తున్నారు మరి కొందరు ఉదయం ఎన్ని గంటలకు వస్తారో తెలీదు, ఎన్ని గంటలకు వెళ్తారో తెలియదు. ఇంకొంతమంది ఉద్యోగులు అయితే వాళ్ళ అవసరాల కోసం మాత్రమే ఈ ఉద్యోగం అన్నట్లు ప్రవర్తిస్తున్నారు. కొన్నిచోట్ల అయితే ఉదయం వచ్చి బయోమెట్రిక్ వేసి ఫీల్డ్ అని చెప్పి వాళ్ళ పనుల మీద వెళు న్నారు మళ్లీ సాయంత్రం వచ్చి బయో మెట్రిక్ వేస్తున్నారు ఇంకా కొన్నిచోట్ల అయితే ఫేక్ జీపీఎస్ ను ఉపయోగించి వాళ్ళు ఎక్కడున్నా సచివా లయంలో ఉన్నట్లుగా బయోమెట్రిక్ వేసుకుంటూ ప్రభుత్వాన్ని ప్రజలని మోసం చేస్తూ ప్రజల సొమ్ముని జీతాలుగా పొందుతున్నారు కనీస బాధ్యతగా సచివాలయానికి ఎవరు వస్తున్నారో ఎందుకు వస్తున్నారో అని అడిగి తెలుసుకునే తీరిక కూడా లేకుండా పక్కవారితో సొల్లు కబుర్లు చెప్పుకోవడం లబ్ది దారులకు వచ్చే చేదు అనుభవం, సచివాలయాలకు వచ్చిన అనంతరం శుభ్రం చేసుకోవాలన్న ఇంకిత జ్ఞానం కూడా లేకపోవడం వీరి అసమర్థతకు నిదర్శనం. మేము డిగ్రీలు చేశాం పీజీలు చేశాం మాకు సచివాలయంలో పనిచేసే అవసరం కూడా లేదన్న రీతిలో వీరి ప్రవర్తన ఉండడం కొసమెరుపు డోర్ టు డోర్ చేయవలసిన పనులను కూడా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం. ఇలా చెప్పుకుంటూ పోతే చాలానే ఉంటాయని ఇలాంటి వారి పై అధికారులు గమనిస్తున్నారో లేదో తెలియదు కానీ వీళ్ళందరికీ ఆఫీస్ టైం లో ఆఫీసులో ఉండకుండా బయట తిరిగే అధికారం ఎవరిచ్చారో అర్థం కాదు ఏమైనా అంటే వేరే ఊరికి ఇన్చార్జి వేశారని, లేకుంటే మండల కార్యాలయంలో మీటింగ్ అని అర్థం కాని సమాధానం చెప్పి పనులు దాటేస్తుంటారు. ఈ ఉద్యోగులు ఆఫీసు సమయాన్ని కూడా వృధా చేస్తూ జీతం తీసు కుంటున్నారని వీరి పనితీరును చూసి లబ్దిదారులే కాకుండా ప్రజలు కూడా అసహనం వ్యక్తం చేయడం ప్రభుత్వానికి పెద్ద మచ్చ ఏర్పడే ప్రమాదం ఉందని పలువురు చర్చించుకుంటున్నారు.

# నందవరం చౌడేశ్వరీ మాత పల్లకీ సేవ



**బనగానపల్లె మే 30 రిపబ్లిక్ న్యూస్** బనగానపల్లె మండలంలోని ప్రముఖ శక్తి క్షేత్రమైన నందవరం చౌడేశ్వరీమాత ఆలయంలో శుక్రవారం సాయంత్రం చౌడేశ్వరీమాత పల్లకీ సేవను సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ఆలయ ఈవో కామేశ్వరమ్మ, అర్చకుల ఆధ్వర్యంలో అమ్మవారిని పల్లకీలో అమ్మవారిని ఊరేగించారు. అధిక సంఖ్యలో భక్తులు పల్లకిసేవ కార్యక్రమంలో పాల్గొని అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక మొక్కులు తీర్చుకున్నారు.

# కడప మహానాడు సక్సస్, ఇక వై.సి.పి. వారికి జైళ్లు - బేయిల్లే గతి.

## -తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి వెల్లడి



**కర్నూల్లో ప్రతినిధి మే 30 (రిపబ్లిక్ న్యూస్)** తెలుగుదేశంపార్టీ కడపలో మే 27,28,29 తేదీలలో జరిగిన మహానాడు గతంలో ఎన్నడూ లేని విధంగా పూర్తిగా విజయవంతమైయిందనీ, చివరి రోజు జరిగిన భహిరంగ సభ నభూతో నభవిష్యత్ అన్నటుల జరిగిందనీ, దీనికి కారణం తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు గారు, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఎంతో ప్రణాళికా బద్దంగా పార్టీ నాయకులకు, కార్యకర్తలకు దిశా నిర్దేశం చేసి మహానాడు విజయవంతానికి ఎనలేని కృషిచేశారనీ, ఈ మహానాడుకు కర్నూలు జిల్లా నుండి కూడా అంచనాలకు మించి నాయకులు, కార్యకర్తలు హాజరై జిల్లాకు ప్రత్యేక గుర్తింపు తీసుకొని వచ్చారనీ హాజరైన వారందరికి కర్నూలు పార్లమెంట్ తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి జిల్లా తెలుగుదేశంపార్టీ తరుపున ప్రత్యేక దన్యవాదములు తెలియజేశారు. ఈ సందర్భంగా ఈ రోజు జిల్లా తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో పార్టీ నాయకులు సోమిశెట్టి వెంకటేశ్వర్లు, ఆకెపోగు ప్రభాకర్, వై. నాగేశ్వరరావుయాదవ్, కె.నాగేంద్ర, ఈశ్వర్,పి.రవికుమార్ గార్లతో కలిసి ఏర్పాటు చేసిన పత్రికా, మీడియా ప్రతినిధుల సామావేశంలో వారు మాట్లాడటం జరిగింది. ఉమ్మడి కర్నూలు జిల్లా నుండి తెలుగుదేశంపార్టీకి చెందిన మంత్రివర్యులు, పార్లమెంట్ సభ్యులు, శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు, మాజీ యం.యల్.ఎ.లు, మాజీ యం.యల్.సి.లు. నియోజకవర్గం పార్టీ ఇన్చార్జీలు, తెలుగుదేశంపార్టీకి చెందిన అన్నిస్థాయిల నాయకులు, కార్యకర్తలు, అభునంధ సంగాల నాయకులు, కార్యకర్తలు, అభిమానలు, మహానాడు వేడుకు తమ తమ అనుచరలుతో హాజరై తమకున్న అభిమానాన్ని చాటుకున్నారనీ తెలియజేశారు. వారందరికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము.కొంతమంది వై.సి.పి. నాయకులు వెన్నుపోటు దినం నిర్వహించాలని నిర్ణయించుకున్నారు, అయితే దానికంటే ముందుగా వివేక బాబాయ్ గోడ్డలిపోటు దినం నిర్వహించి, ద్రోహులెవరో తేల్చాలనీ నవాల్ విసిరారు. 5 సంవత్సరాలు అధికారంలో ఉన్న జగన్ ఎందుకు నిగ్గుతేల్చలేదనీ ప్రశ్నించారు. కడప మహానాడుతో బెంబేలెత్తిపోయిన జగన్మోహన్రెడ్డి ఎక్కడ దాక్కున్నారో వై.సి.పి. వారికి దిక్కుతోచడం లేదని, తెలుగుదేశం సత్తాఏమిటో ఒక మహిళ ఆధ్వర్యంలో మహానాడు నిర్వహించి నారీశక్తి ఎలాఉంటుందో జగన్కు తెలిసి వచ్చేలా ఈ మాహానాడు ద్వారా చంద్రబాబునాయుడు గారు బుద్ధి చెప్పారనీ, తెలుగుదేశం జెండా లేకుండా చేస్తామని ప్రగల్భాలు పలికిన జగన్కు ఆ పసుపుజెండా సత్తాదఏమిటో కడప గడ్డమీదనే చూపించారనీ, ఇంకా సిగ్గులేకుండా వై.సి.పి. వారు మేకపోతు గాంభీర్యాన్ని ప్రదర్శిస్తూఉన్నారు. వై.యస్.ఆర్.సి.పి. నాయకులు అధికార మదంతో చేసిన పాపాలకు శిక్షలు అనుభవిస్తున్నారనీ, రోజుకోకరు జైలకు, కోర్టు చుట్టూ బెయిళ్ల కోసం ప్రదక్షణలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. ఇక వై.సి.పి. నాయకులకు జైలు, బెయిలు తప్ప, రాజకీయ జీవితం శూన్యమని, ప్రజాజీవనంలోకి రావడం కళ అని తెలియజేశారు. ఈ రోజు మహానాడు భారతదేశంలో ఏక్కడ కూడా జరుగని విధంగా జరుపుకోవడం, ఒక చరిత్రగా నిలిచిపోయిందనీ, ముఖ్యమంత్రిగా శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ప్రధానమంత్రిని సైతం ఆశ్చర్యానికి గురిచేశాయనీ, కేవలం అధికారంలోకి వచ్చిన 11 నెలలోనే ప్రజలకు ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలుచేశారనీ, ఇప్పటికే సామాజిక పెన్షన్లు పెంచడం, అన్నక్యాంటీన్లు తెరవడం, జి.ఓ. నెం.1ని రద్దు చేయడం, డి.యస్.సి. ద్వారా ఉపాధ్యాయపోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేయడం, దీపం పథకం కింద మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇవ్వడం వంటివాటిని అమలు చేశామని, రానున్న జూన్ మాసంలో తల్లికి వందనం, అగస్టులో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, అలాగే రైతాంగానికి ప్రకటించిన 20 వేల రూపాయలను వారి కాతాల్లో జమ చేయడం జరుగుతుందనీ తెలిపారు. అయితే ప్రతిపక్ష హెూదా కూడా లేని వై.సి.పి. వారు ప్రజలను ఎన్నో రకాల ఇబ్బందులకు గురిచేసినందు వల్లనే ఈ రోజు వారికి 11 సీట్లు ఇచ్చారు. అయినా వారికింకా జ్ఞానోదయం కలుగలేదనీ, ప్రజలు మర్చిపోతున్న సమయంలో మరలా మేము ఇంకా ఉ న్నామనీ చెప్పుకోవడానికి, ఉనికి కాపాడుకోవడానికి తప్ప వై.సి.పి. వారికి ప్రజల పట్ల, వారి సమస్యల పట్టల ఏమాత్రం చిత్తశుద్ధి లేదనీ ఇక వలారి మాటలు నమ్మే స్థితిలో ఈ రాష్ట్ర ప్రజలు నమ్మే స్థితిలో లేరనీ మహానాడు విజయవంతంతో మరోసారి రుజువు చేశారనీ తెలిపారు. ఇకనైనా చౌకబారు కార్యక్రమాలు మానుకోవాలనీ హితవు కోరారు.

ప్రజా దిన పత్రిక రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
9948814188,
9985876888
ప్రకటన
ప్రజా సమస్యల పై అనునిత్యం ప్రజా గళాన్ని అక్షర సత్యాలతో కూడిన
సంచలన వరుస కథనాలను అందిస్తూ దూసుకెళ్తున్న
ప్రజా రిపబ్లిక్ దినపత్రికకు రెండు తెలుగు రాష్ట్రాలలో
తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ జిల్లాలలో, నియోజకవర్గాలలో
స్టాఫ్ రిపోర్టర్లు, పాత్రికేయులు, మండలాల నందు పాత్రికేయులు కావలెను.
ప్రజల పక్షాన నిలుస్తూ సమస్యల పరిష్కారానికి అక్షర పోరాటం
చేయడానికి మాతో కలిసి పని చేసేందుకు ఆసక్తి గల అభ్యర్థులు
కర్నూలు మరియు నంద్యాలలోని మా కార్యాలయముల
నందు లేదా ఫోన్ నెంబర్లకు సంప్రదించగలరు.
ప్రజా రిపబ్లిక్ దినపత్రిక కార్యాలయం, షాప్ నెం: 26, మొదటి అంతస్తు, శ్రీనివాస కాంప్లెక్స్, శ్రీనిధి టిఫిన్ సెంటర్ ఎదురుగా, నంద్యాల - 518501
డోర్ నెం:46/181/బి-1, మనోజ్ టాలెంట్ స్కూల్ దగ్గర, బుధవార పేట, కర్నూలు - 518001
బొజ్జ నాగేంద్ర
ఎడిటర్ & మేనేజింగ్ డైరెక్టర్

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com